## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:109 | శనివారం నవంబర్ 15 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## బీహార్‌లో నితీశ్ ఏకఛత్రాధిపత్యం.

# ఒక్కసారే ఎమ్మెల్యేగా..

### 20 ఏళ్ల నుంచి సీఎంగా: దటీజ్ నీతీశ్

బిహార్ ఎన్నికల్లో మరోసారి నీతీశ్ నేతృత్వంలో ఎన్డీఏ భారీ విజయం సొంతం చేసుకొంది. అవినీతి మకిలి అంటని నేతగా ఆయన్ను బిహార్ ప్రజలు మరోసారి ఆదరించి గతంలోకంటే ఎక్కువ సీట్లను అప్పగించారు. దీంతో బిహార్‌ను సుదీర్ఘకాలం పాలించిన సీఎంగా ఆయన తన రికార్డును మరింత బలోపేతం చేసుకోవడానికి సిద్ధమయ్యారు. తనను రాజకీయ చాణుక్యుడు అని ఎందుకంటారో నిరూపించారు. పేజి 2లో

- నీతీశ్‌కు వృద్ధాప్యం మీద పడింది.. బ్యాలెన్స్ కోల్పోతున్నారు.. ఆయన ఓ పల్టూరామ్.. అధికారం కోసం ఎవరితోనైనా కలిసి నడుస్తారు.. ఇవీ, ప్రత్యర్థులు ఆయనపై చేసే విమర్శలు.
- నీతీశ్ ఓ గొప్ప రాజకీయవేత్త.. పరిణామాలు ఎలా మారుతున్నాయో ఆయన పసిగట్టినంతగా మరెవరికీ సాధ్యం కాదంటారు తన మద్దతుదారులు.
- వీటన్నింటికీ మించి సుశాసన్‌బాబుగా ఆయనకున్న ఇమేజ్ ఏమాత్రం చెక్కుచెదరలేదనడానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే నిదర్శనం.
- ఆయన ఇమేజ్ ముందు ప్రభుత్వ వ్యతిరేకత దూదిపింజెలా తేలిపోయింది.
- ఫలితంగా గతంలో కంటే జేడీయూ, కూటమి అధికంగా సీట్లు గెలుచుకున్నాయి.

## ఎన్డీయే, మోదీ నాయకత్వంపై

### ప్రజల విశ్వాసం మరోమారు రుజువైంది: పవన్ కల్యాణ్



అమరావతి: బిహార్ ఎన్నికల్లో విజయంతో ఎన్డీయే, నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరోమారు రుజువైందని జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. భారత దేశ సమగ్రాభివృద్ధి, సుస్థిర పాలన మోదీతోనే సాధ్యమని దేశ ప్రజలు విశ్వసిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంతటి విజయానికి కారకులైన నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. బిహార్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలంగా సేవలందిస్తున్న నీతీశ్ కుమార్ పట్ల ఆ రాష్ట్ర వాసులకు ఉన్న అభిమానం చెక్కు చెదరలేదన్నారు. బిహార్‌లో విద్య, వైద్య ప్రమాణాలను మెరుగుపరచి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుకువెళ్లారని కితాబిచ్చారు. ఈ విజయానికి కృషి చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా , బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, భాజపా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాకు అభినందనలు తెలిపారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి శుభాకాంక్షలు చెప్పారు. ఉప ఎన్నికలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం.. కవిత ఆసక్తికర పోస్టు


2 లో

### ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్రకటించిన లోకేశ్



2 లో

## ఫలితాలు నిరుత్సాహ పరిచాయి..

### ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిస్తాం: కేటీఆర్

హైదరాబాద్: 'రాజకీయాల్లో గెలుపోటములు సహజం. ముందుకు పోదాం, కార్యకర్తలు సన్నద్ధం కావాలి. మరింత బలంగా పనిచేద్దాం. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే వరకూ శ్రమిద్దాం' అని అన్నారు భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై సుమారు 25వేల ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.



పేజి 2లో

# చిన్న వెంకన్న ఆలయంలో

# ఈవో కి తలనొప్పిగా తయారైన సిబ్బంది ?

### తక్కువ రేటు ఉన్న ఆలయ మండపాలకు బదులు, సిబ్బంది ఎక్కువ రేటు ఉన్న ప్రైవేట్ మండపాలను సిఫార్సు చేసి ఆలయ ఆదాయానికి గండి కొడుతున్నారు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి టి రమేష్ నవంబర్ 14 ద్వారకాతిరుమల**

రాష్ట్ర దేవాలయాల్లో ఒకటైన ద్వారకాతిరుమల పుణ్యక్షేత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు.భక్తులు స్వామివారి సన్నిధిలో వివాహాలు జరుపుకొనుటకు కళ్యాణ మండపం బుక్ చేసుకుంటారు.ఆలయం అధికారులు భక్తులుపై నిలువు దోపిడి చేస్తుంటారు అని భక్తులు ఆరోపణలు అయితే స్వామివారి సన్నిధి లో పెళ్లి చేసుకోవడానికి వారికి కళ్యాణ మండపాలు తక్కువ రేటు ఉన్న కానీ ఎక్కువ రేటు చూపించి ప్రైవేట్ కళ్యాణ్ మండపాలను చూపించి స్వామి వారి ఆదాయాన్ని గండి కొడుతున్నారు. గతం నుండి ఆరోపణలు అయితే సి.ఆర్. వో ఆఫీస్ లో పనిచేసే సిబ్బంది అక్కడ డ్యూటీ చేయాలంటే అంటే అధికారులకి ముడుపులు చెల్లించాల్సిందే మరి సిబ్బంది అక్కడ ఎవరు డ్యూటీ చేసినా అధికారులకు మండపాలు వేసుకునే వారి దగ్గర నుండి 20,000 నుండి 30,000 వరకు రూపాయలు వరకు ఆ సిబ్బందికి ఇవ్వవలసింది. లేకపోతే అధికారులు వాళ్ళ డ్యూటీలు ఉంచారు.ఇన్ని జరుగుతున్న పట్టించుకోని ఆలయం ఈవో సత్యనారాయణ మూర్తి ఆయన మౌనం వెనకాల ఎన్ని ఆది శక్తులు ఉన్నాయనేది వేచి చూడాలా తాజాగా మరొకటి వెలుగులోకి వచ్చింది.ఓ ఉద్యోగం సస్పెండ్ చేశారు. కళ్యాణ మండపానికి లైటింగ్ వేసేందుకు రుసుము 5990 కట్టించుకుని నెలరోజుల వరకు జమ చేయనందువల్ల దేవాలయం ఉద్యోగి అప్పన్న ను సస్పెండ్ చేశారు.గతంలో కొంతమందిని సస్పెండ్ చేశారు.వారి దగ్గర నుండి సొమ్ములు రికవరీ చేస్తున్నారా లేదా? అయితే ఆలయం విభాగంలో ఎవరు ఎక్కించాలన్న ఆయన ఇంటి ముందు ఉండాల్సిందే ఓ అధికారిముడుపులు ఎక్కువగానే చెల్లిస్తున్నారని ఆరోపణలు ఏదేమైనా సరే అవినీతి చేసే వారికి పెద్దపీట వేస్తున్నారని గ్రామస్తులు . స్వామి వారి సన్నిధి అలాగే ఆలయ ఉద్యోగుల మీద చిన్న డాక్యుమెంటరీ టెండర్ రూపంలో అనేక రకాలుగా ఆదాయాలు వస్తూ ఉంటాయి .ఫ్యాన్సీ షాపులు, కూల్ డ్రింక్ ,చెప్పులు స్టాండు, క్లోక్ షాపులు ,కొబ్బరికాయ స్టాళ్లు ,పూలమాలలో ,తులసి మాలలు, పలహారశాల ,హెూటల్స్, టోల్ గేట్లు ,లడ్డు అమ్ముకుంటే లాభం పులిహోరమ్ముకుంటే లాభం టికెట్లు అమ్ముకుంటే లాభం అన్నదానాలు చెప్పి నిత్యం ఆదాయం వస్తున్నటువంటి కేశఖండశాల జుట్టు మీద వచ్చే ఆదాయం అలాగే భక్తులు విరాళంగా ఇచ్చే ఆదాయాలు గోశాల గో ఆలయాలు అగరబత్తులు మీద పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని సుమారు 500 నుంచి 600 మంది ఉద్యోగస్తులు టెంపరరీ గాని ఎన్ ఎం ఆర్ లాగా గాని పర్మినెంట్ ఉద్యోగస్తులు ఇలాగ ఈ ఆలయానికి ఒక భక్తుడు వచ్చి దర్శనం చేసుకుని వెళ్తుంటే సరైన టైంలో భక్తుడికి ఆహారం అందించలేనటువంటి ఆలయం అధికారులు షాపుల మీద పెట్టే దృష్టి భక్తుల మీద పెడితే భక్తులకి ఒక క్యాంటీన్ కూడా సదుపాయం లేదని భక్తులు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**సిఆర్ఓ ఆఫీస్ లో ఎమ్మార్ పుస్తకాల పేజీలు చింపిన విషయంపై మౌనంగా ఉన్న ఆలయం ఈవో సత్యనారాయణ మూర్తి ,రెండు నెలలే ఉంటా నేను వెళ్ళిపోతా నాకెందుకులే అని పట్టించుకోవట్లేదు అని మరి కొన్ని ఆరోపణలు అసలు సీసీ కెమెరాలు పరిరక్షణలో ఉన్నాయా మరి పరిరక్షణలో ఉన్నప్పుడు ఆ సీసీ కెమెరాలు దృశ్యాలు చూసే అధికారి పక్కదారి పట్టిస్తున్నారా, అనేది వేచి చూడాలి లిదేవాలయానికి ఎంతో వెన్నుముక గా ఉండే సీసీ కెమెరాలు పరిరక్షణలో లేకపోవడమా లేదా ఇంజనీరింగ్ సెక్షన్ అధికారి వారు ప్రాబ్లమా?**

**జన సముద్రం స్పెషల్ న్యూస్**





ఈవో సత్యనారాయణమూర్తి

# బాలల హక్కుల పరిరక్షణ కు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్
నవంబర్ 14 పట్టణ పరిధిలో







మహబూబాబాద్ పట్టణ పరిధిలో
నవంబర్ 14- జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహబూబాబాద్ మండలం పరిధిలోని ముత్యాలమ్మగూడెం గ్రామం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ నాగేశ్వర్ రావు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ... బాలల హక్కుల పరిరక్షణకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయసహాయం ద్వారా కృషి చేస్తుందని అన్నారు. 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన బాల బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం కింద కఠిన శిక్షలు అమలు అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, బాల్య వివాహాల నిషేధ చట్టం, బి మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, డ్రగ్ అబ్యూస్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఏ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.అనంతరం సీనియర్ న్యాయవాది చెన్న మల్లా రెడ్డి మాట్లాడుతూ.. నేటి బాలలే భావి భారత పౌరులని, ప్రతి ఒక్కరు తమ పౌర హక్కులను విధిగా తెలుసుకోవాలని, అదేవిధంగా పురోగతిస్తున్న సాంకేతికతను విద్యార్థులందరు అంది పుచ్చుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు కేటాయించి రెండో దశ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలి

## ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలి

## -సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.14)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని రాయరావుపేట గ్రామంలో సర్వే నెంబర్ 178లో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించి రెండో దశ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా ఇండస్ట్రియల్ పార్కులో స్థానికులకు ఉపాధి కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున రాయరావుపేట గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన కుటుంబ సర్వే అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ సొంత వ్యవసాయం లేక వ్యవసాయేతర పనులైన భవన నిర్మాణం రంగంలో ట్రాన్స్పోర్ట్ రంగంలో ఇతర పరిశ్రమల్లో పనిచేయడానికి మేడ్చల్,హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు ఇక్కడి ప్రజలు వెళ్లి పనిచేస్తున్నారని అన్నారు.మేడ్చల్ జిల్లాకు ఆనుకొని ఉన్న ఈ గ్రామంలో ఇండ్ల స్థలాల ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని,గ్రామ పేదలు సొంత ఇంటి స్థలం కొనుక్కోలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో దశను వెంటనే ప్రారంభించి రాయారావుపేట పేదలందరికీ 178 సర్వే నెం.లో గల ప్రభుత్వ భూమిని ఇళ్ల స్థలాలకు వెంటనే కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రాయరావుపేటలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్కులో స్థానిక యువతకు,మహిళలకు ఉపాధి కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి కంచిమేకల ఆంజనేయులు,నాయకులు బండ యాదగిరి,పోరుబోతుల సత్యనారాయణ,పండాల నరసింహ,గద్దె రాజు,కూకుట్ల మల్లేశం,రాజు,రాము తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం.. కవిత ఆసక్తికర పోస్టు

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన తర్వాత తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఆసక్తికరంగా మారింది. " కర్మ హిట్స్ బ్యాక్" అంటూ ఆమె ట్వీట్ చేశారు. ఇవాళ వెలువడిన జూబ్లీహిల్స్ ఫలితాల్లో భారత రాష్ట్ర సమితి ఓటమి చవి చూసిన సంగతి తెలిసిందే. ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# నాపై దుష్ప్రచారాన్ని ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు:



హైదరాబాద్: భారీ మెజార్టీతో గెలిపించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. 24,729 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన ఆయనకు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరణ పత్రం అందజేశారు. అనంతరం నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడారు." నా విజయం కోసం కృషి చేసిన కాంగ్రెస్ అధిష్ఠానం, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, సీనియర్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేశారు. ఈ రోజుతో ఎన్నికలు ముగిశాయి. అందరం కలిసి మన ప్రాంత అభివృద్ధి కోసం పనిచేద్దాం. భారత రాష్ట్రసమితి నేతలు నాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఆ పార్టీ చేసిందేమీ లేకనే ప్రచారంలో చెప్పుకోలేదు. కేవలం నా గురించి దుష్ప్రచారం చేసి గెలవాలని %దీ=వా% చూసింది. అన్ని దుష్ప్రచారాలను ప్రజలు ఓటుతో తిప్పికొట్టారు. బెదిరిస్తే ప్రజలు ఓటు వేసే రోజులు ఎప్పుడో పోయాయి. నన్ను నమ్మి ఓట్లు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు. నియోజకవర్గ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా" అని తెలిపారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు, భారత రాష్ట్రసమితి అభ్యర్థి మాగంటి సునీతకు 74,259 ఓట్లు, భాజపా అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి 17,061 ఓట్లు పోలయ్యాయి.

# ఫలితాలు నిరుత్సాహ పరిచాయి..



మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు. ఈ ఉప ఎన్నిక పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, బలాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయం %దీ=వా% మాత్రమేనని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని అన్నారు. ఇకపైనా ప్రజా సమస్యలపై తమ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడాం..**
"వ్యక్తిగత సమస్యలు ఉన్నా, పార్టీ నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల్లో విజయం కోసం నిర్విరామంగా పనిచేశారు. వారికి పేరు పేరునా ధన్యవాదాలు. ప్రతి బూత్‌లో స్థానిక నాయకత్వం బాగా పనిచేసింది. మాగంటి సునీతకు రాజకీయ అనుభవం లేకపోయినా ఆమె ఎంతో కష్టపడ్డారు. ఒక రకంగా పోరాటమే చేశారు. గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ అద్భుతమైన పాత్ర పోషిస్తోంది. ప్రజా సమస్యలు కేంద్రంగా కొట్లాడుతున్నాం. ఈ ఎన్నికల్లో మాకు ఓటు వేసిన ప్రతి ఓటరుకు ధన్యవాదాలు. అటు ప్రజాక్షేత్రం, ఇటు సోషల్‌మీడియాలోనూ మేము పనిచేస్తున్నాం.
ఈ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడాం. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసు. వాటి గురించి నేను మాట్లాడను. ప్రచారం ముగిసే వరకూ ఒకరకంగా.. ముగిశాక మరో రకంగా జరిగాయి"

**అప్పుడు కాంగ్రెస్ ఒక్క సీటు గెలవలేదు**
"2014-23 మధ్య ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. అప్పటి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికలోనూ గెలవలేదు. మేము ఐదు గెలిచాం. రెండింటిలో ఓడిపోయాం. జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తే కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకట్రెండు కార్పొరేట్ సీట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించగలిగాం. ప్రజా సమస్యలు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. కుల, మత రాజకీయాలు, అసభ్య పదజాలం ఉపయోగించలేదు. చాలా హుందాగా పోరాటం చేశాం. ప్రజలకు అవసరమైన పాయింట్లు మాత్రమే చర్చకు పెట్టాం. కాంగ్రెస్, భాజపా ఎన్ని రకాలుగా కవ్వించే ప్రయత్నం చేసినా సంయమనం పాటించాం. పదేళ్లు ప్రభుత్వం నడిపిన ఒక జవాబుదారీ పార్టీగా జూబ్లీహిల్స్‌కు ఏం చేశారంటే. రూ.5వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశాం"

**ఇదొక చిన్న సెట్ బ్యాక్ మాత్రమే..**
"జాతీయ స్థాయిలో చూస్తే బిహార్‌లో కాంగ్రెస్ ఉనికి కోల్పోయే పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నిక భారత రాష్ట్ర సమితికి చిన్న సెట్ బ్యాక్ మాత్రమే. ఫలితాలను సమీక్షించుకుంటాం. ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అధికార పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా దీటుగా ఎదుర్కొని మంచి ఓటింగ్ సాధించాం. ఒక పార్టీ డిపాజిట్ కోల్పోయే పరిస్థితి వచ్చింది. దొంగ ఓట్ల గురించి స్పష్టమైన ఆధారాలు ఇచ్చాం. పోలింగ్ రోజు మా అభ్యర్థి పట్టుకున్నారు. ఎన్నికల కమిషన్, పోలీసులు సమాధానం చెప్పాలి. ఓటమికి సాకులు వెతకడం లేదు. చర్చ జరగాలని కోరుకుంటున్నాం. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయమై బెంగాల్‌లో హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో కూడా పది చోట్ల ఉపఎన్నికలు రావాల్సిందే. ఒక్క ఉప ఎన్నికకే కాంగ్రెస్ ఇన్ని ఆపసోపాలు పడింది. పది చోట్ల ఉపఎన్నికలు జరిగితే సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలను తీసుకొస్తారేమో" అని కేటీఆర్ అన్నారు.

# బిహార్‌లో నితీశ్ ఏకఛత్రాధిపత్యం.

మొదటి పేజీ తరువాయి

**అసెంబ్లీ ఎన్నికలకు రాంరాం**
బిహార్‌కు అత్యధిక కాలం సీఎంగా ఉన్న నీతీశ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో చివరిసారి పోటీ చేసింది మాత్రం 1985లోనే. ఆ తర్వాత నుంచి లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. మళ్లీ రాష్ట్ర రాజకీయాల్లో వచ్చాక మాత్రం అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలవలేదు. శాసనమండలి మార్గాన్ని ఎంచుకొన్నారు. ఒక స్థానంలో గెలవడం తనకు చాలా సులువనీ.. అన్ని స్థానాలపై దృష్టిపెట్టడానికి వీలవుతుందనే ఈ మార్గం ఎంచుకొన్నట్లు పలు సందర్భాల్లో వెల్లడించారు. 2005లో ఆర్జేడీపై వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళ్లిన నీతీశ్-వాజ్‌పేయి జోడీ ఎన్డీఏను అధికారంలోకి తెచ్చింది. దీంతో రెండోసారి సీఎం పదవి చేపట్టారు. నాటినుంచి 'జంగల్‌రాజ్' ఇమేజ్ నుంచి బిహార్‌ను బయటపడేసేందుకు అన్నివిధాలా కృషి చేశారు. ప్రజా సంక్షేమ బడ్జెట్లతో పాటు.. గూండాలను ఉక్కుపాదంతో అణచివేశారు. అవినీతి మరకలు అంటుతాయనే భయంతో తన కుటుంబాన్ని కూడా రాజకీయాలకు దూరంగా ఉంచారు. ఇప్పటికీ నీతీశ్‌కుమార్ కొడుకు పేరు చాలామందికి తెలియదంటే నమ్మాల్సిందే. మహాదళితులు, అత్యధిక వెనుకబడిన వర్గాలనే రెండింటిని సృష్టించి.. ఆర్జేడీ ఓటు బ్యాంక్‌కు తీవ్రంగా గండి కొట్టారు. నీతీశ్‌పై అవినీతి ఆరోపణలు చేయాలంటే ప్రత్యర్థులు కూడా పదిసార్లు ఆలోచించుకొంటారంటే ఆయనకున్న క్లీన్ ఇమేజ్‌ను అర్థం చేసుకోవచ్చు.

**ఎన్డీయేతో బంధంలో దాగుడుమూతలు**
మోదీ రాకతో బిహార్ రాజకీయాల్లో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రధాని మోదీతో బిహార్ సీఎం నీతీశ్‌కు తొలినాళ్లలో గొప్ప స్నేహం లేదు. గుజరాత్ అల్లర్లలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో ఆ రాష్ట్ర సీఎంగా ఉన్న మోదీతో కలిసి 2010 ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి కూడా నీతీశ్ ఇష్టపడలేదు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో భారీ విజయం సాధించడంతో.. బిహార్‌లో పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం పదవికి నీతీశ్ రాజీనామా చేశారు. జీతన్‌రామ్ మాంఝీని సీఎంగా చేశారు. 2015 ఎన్నికలకు ముందు తిరిగి సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఆ ఏడాది కాంగ్రెస్, ఆర్జేడీతో జేడీయూ ఎన్నికల బరిలోకి దిగి విజయం సాధించింది. కానీ ఆ తరవాత ఆ స్నేహాన్ని కాదనుకున్న నీతీశ్ తిరిగి ఎన్డీఏ గూటికి చేరారు. 2022 ఎన్నికల తర్వాత మళ్లీ ఆర్జేడీతో జట్టు కట్టిన ఆయన 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు తిరిగి ఎన్డీఏలోకి వచ్చారు. ఏడాది క్రితం జరిగిన ఆ ఎన్నికలతో కేంద్ర ప్రభుత్వంలో అత్యంత కీలకంగా మారారు. వాస్తవానికి నీతీశ్ ఇమేజ్‌తో పోటీపడే నేత భాజపాలో కూడా లేకపోవడంతో.. ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రకటన చేయకపోయినా.. ఆయన నేతృత్వంలోనే ఎన్నికలకు వెళుతున్నట్లు స్వయంగా మోదీ, అమిత్‌షా ఇటీవల ప్రకటించారు.

**ప్రజానాడి తెలిసిన నేత..**
రాజకీయ నేతగా నీతీశ్‌ది వినూత్న శైలి. ప్రతి ఎన్నికల్లో ప్రజలను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా ఆలోచిస్తారు. ఓసారి జంగల్‌రాజ్ నిర్మూలన అంటే, మరోసారి వెనుకబడిన వర్గాల సంక్షేమం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 125 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలుచేస్తున్న ప్రభుత్వం.. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రారంభించింది. రాష్ట్రంలోని మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేసింది. దీంతోపాటు ఉపాధిపై అధికంగా దృష్టిపెట్టిన అజెండాను ప్రకటించారు. ఇవన్నీ ఎన్డీఏకు కలిసొచ్చాయి. మరోసారి నీతీశ్ సీఎం పీఠం ఎక్కేందుకు బాటలు పరిచాయి.

# త్వరలో ఏపీలో డ్రోన్ ట్యాక్సీలు: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి
విశాఖపట్నం: ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. త్వరలో రాష్ట్రంలో డ్రోన్ ట్యాక్సీలు అభివృద్ధి చేస్తామన్నారు. డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు కేంద్రం సాయం అందించాలన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస్‌వర్మ, మంత్రులు టీజీ భరత్, జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఐటీ భవిష్యత్ అవకాశాలను సీఎం అందిపుచ్చుకున్నారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కితాబిచ్చారు. డ్రోన్లు, స్పేస్, క్వాంటం, ఏఐలోనూ సీఎం ముందంజలో ఉన్నారని చెప్పారు. దేశంలో తొలిసారి డ్రోన్, స్పేస్ సిటీల ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.
"కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో డ్రోన్ సిటీ నిర్మాణం కాబోతోంది. డ్రోన్ సిటీలో టెస్టింగ్- సర్టిఫికేషన్ సెంటర్లు, 25 వేల మందికి శిక్షణ ఇచ్చేలా వసతులు కల్పిస్తాం. డ్రోన్ సిటీ ఏర్పాటుతో 40 వేలకు పైగా ఉద్యోగావకాశాలు వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 50 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాం. సత్యసాయి, తిరుపతి జిల్లాల్లో దేశంలో తొలిసారి స్పేస్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం.
స్పేస్ సిటీతో అంతరిక్ష రంగంలో పరిశ్రమల భాగస్వామ్యం పెంపే లక్ష్యం. దీని వల్ల పదేళ్లలో రూ.25వేల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 35 వేల మందికి ఉపాధి లభిస్తుంది. స్పేస్ పాలసీలో భాగంగా స్పేస్ టెక్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. డ్రోన్, స్పేస్ సిటీలతో భారత వైమానిక- అంతరిక్ష రంగాల్లో కొత్త శకం ఆరంభం కాబోతోంది. స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధనకు డ్రోన్, స్పేస్ సిటీలు కీలకం. స్పేస్ సిటీకి సంబంధించి బ్లూ స్పేస్, ఎథర్నల్ ఎక్స్‌ప్లోరేషన్ గిల్డ్, అల్గోబోటిక్స్, సెన్సెల్మేజ్, అకిన్ అనలిటిక్స్ సొల్యూషన్, ఏర్వేస్ ఇండస్ట్రీస్‌తో ఎంవోయూలు కుదిరాయి" అని గోయల్ పేర్కొన్నారు.

# దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్: సీఎం చంద్రబాబు

విశాఖ: దేశంలోనే అందమైన నగరంగా విశాఖకు పేరుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 72 దేశాల ప్రతినిధులు వచ్చారన్నారు.
"విశాఖను సురక్షితమైన నగరంగా కేంద్రం ఇటీవల ప్రకటించింది. దేశానికి గేట్‌వేలా ఆంధ్రప్రదేశ్ మారుతోంది. పెట్టుబడిదారుల లక్ష్యంగా మన రాష్ట్రం ఎదుగుతోంది. ప్రధాని మోదీ పరిపాలనపై దేశ ప్రజలకు విశ్వాసం ఉంది. 2047లోగా మనదేశం నంబర్ వన్ ఎకానమీ అవుతుంది. ప్రజలు, వనరులు, సాంకేతికతను సమర్థంగా వాడుకుంటే తిరుగులేదు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూసే పరిస్థితి వచ్చింది. పేదరికం, అసమానతలు రూపుమాపేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నాం. గ్రీన్‌ఎనర్జీ వినియోగం, స్వర్ణాంధ్ర దిశగా వేగంగా అడుగులు వేస్తున్నాం. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఐటీలో మనవాళ్లే ముందుంటున్నారు. ఏపీకి స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్స్ సిటీ, క్వాంటమ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ వస్తున్నాయి. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీలో మన రాష్ట్రమే ముందుంది. ఏపీకి అనేక కంపెనీలు వచ్చి పెట్టుబడులు పెడుతున్నాయి. అరకు కాఫీని అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

# ఏపీకి మరో భారీ పెట్టుబడి.. ప్రకటించిన లోకేశ్

మొదటి పేజీ తరువాయి
అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ రూ.లక్షా పది వేల కోట్ల పెట్టుబడి పెడుతోందని మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇది మరో భారీ పెట్టుబడి అని పేర్కొన్నారు. పునరుత్పాదక విద్యుత్, బ్యాటరీ, పంప్డ్ స్టోరేజ్ రంగాల్లో బ్రూక్‌ఫీల్డ్ పెట్టుబడులు పెడుతున్నట్లు వివరించారు. రియల్‌ఎస్టేట్, బీసీసీలు, ఇన్‌ఫ్రా, పోర్టుల్లోనూ పెట్టుబడులు వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు.

# ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని తరలించే ప్రతిపాదన విరమించుకోవాలి

### స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.14)

జనసముద్రం న్యూస్ భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని ఎస్సీ కాలని (వాడ) నుండి అంగన్వాడి కేంద్రాన్ని మార్చాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.స్లాబ్ పెచ్చులు ఊడుతున్న అంగన్వాడి కేంద్రానికి వెంటనే నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం రోజున భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని రెండవ రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ సర్వే సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సామాజిక,ఆర్థిక సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని ప్రధానంగా దళిత వాడలో దళిత పిల్లలు మరియు గర్భిణీ



స్త్రీలకు,బాలింతలకు పౌష్టికాహారం అందించడానికి,ఆరు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రీ - స్కూల్ విద్య అందించడానికి అందరికీ అందుబాటులో వారి మధ్యన ఏర్పాటు చేసిన అంగన్వాడి కేంద్రాన్ని వివిధ కారణాలు,కుంటి సాకులు చెప్పి మార్చాలని చూస్తున్న అధికారుల ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే దళితులు విద్యపరంగా,వైద్యపరంగా,ఉపాధిపరంగా,హార్దికప రంగా వెనుకబాటు గురవుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దళితుల స్థితిగతులలో మార్పు రాలేదని పాలకులు మారిన దళితుల జీవితాల్లో మాత్రం రాలేదని నేటికీ అనేక రంగాలలో వెనకబాటుకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.అనాజిపురం గ్రామంలో దళితవాడలో ఉన్న అంగన్వాడి కేంద్రం దళిత ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని,అలాంటి కేంద్రాన్ని మార్చొద్దని సూచించారు.అంగన్వాడి కేంద్రము 2010 సంవత్సరంలోనే నిర్మాణం



చేసినారని అక్కడక్కడ బిల్డింగ్ సంబంధించిన స్లాబు పెచ్చులు ఊడుతున్నాయని వాటికి తక్షణము నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపడితే ఎలాంటి ఇబ్బంది ఉండదని అందుకు జిల్లా కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిధులు కేటాయించి మరమ్మతులు చేపట్టాలని కోరారు.మరమ్మతులు చేపట్టకుండా అంగన్వాడి కేంద్రాన్ని వేరే ప్రాంతానికి మార్చాలని చూస్తే కాలనీ ప్రజలతో ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని నర్సింహ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు అబ్దుల్లాపురం వెంకటేష్,కొండపురం యాదగిరి,బొల్లెపల్లి లీల,శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్,సభ్యులు,గ్రామ ప్రజలు బొల్లెపల్లి స్వామి,బొల్లెపల్లి క్రాంతి,బరిగల నవీన్,బొల్లెపల్లి అంజయ్య,వెంకటస్వామి,బొల్లెపల్లి పద్మ,శారద,బుచ్చమ్మ మొగిలిపాక స్వరూప,చేగూరి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులతో నెహ్రూ జయంతి సంబరాలు

జగిత్యాల నవంబర్ 14 జన సముద్రం జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తారక రామానగర్ అంగన్వాడి కేంద్రంలో చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులతో నెహ్రూ జయంతి సందర్భంగా పిల్లలు పలు వేషధారణతో నెహ్రు జయంతి సంబరాలు నిర్వహించడం జరిగింది.ఇందులో చిన్నారిలు,విద్యార్థి విద్యార్థులు నెహ్రు ఉపాధ్యాయురాలుగా సంబరాలు నిర్వహించి అనంతరం నెహ్రు గూర్చి పిల్లలకు పలు విషయాలు వివరించడం జరిగింది.

నేటి పిల్లలే రేపటి భారతదేశాన్ని నిర్మిస్తారు.మనం వారిని ఎలా పెంచుతామనే దానిపై దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.అని ఆయన నమ్మేవారు.దేశ భవిష్యత్తు కోసం పిల్లలకు నాణ్యమైన విద్య మరియు మంచి వాతావరణం కల్పించాలని ఆయన ఎప్పుడూ నొక్కి చెప్పారని, అంగన్వాడి



కేంద్రంలో పిల్లలకు అర్థమయ్యే విధముగా వివరించిన అంగన్వాడి టీచర్ఈ కార్యక్రమంలో



భాగంగా అంగన్వాడీ టీచరు,ఆయాతల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# దళిత హక్కుల సాధనకు 'చలో ఢిల్లీ' కరపత్రం ఆవిష్కరణ

**దళితుల సాధికారతకై చలో ఢిల్లీ పిలుపు**

**రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగాలి ఎమ్మార్పీఎస్**

**సామాజిక న్యాయ సాధనకు కరపత్రం విడుదల**

**ప్రతి గ్రామంలో అవగాహన పెంచాలి: ఎమ్మార్పీఎస్ నేతలు**

**దళితులపై దాడులను అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలి**

**రాజ్యాంగ విలువల రక్షణే సమానత్వ సమాజానికి మార్గం**

**సీజేఐ గవాయి ఘటనపై ఢిల్లీలో భారీ నిరసనకు పిలుపు**

**యువత ముందుకు వస్తేనే**



**అభివృద్ధి సాధ్యం**

**ఎమ్మార్పీఎస్ కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ కో కన్వీనర్ బొంకూరి కార్తీక్ మాదిగ**

ఎల్కతుర్తి 14 నవంబర్(జనసముద్రం)

ఎల్కతుర్తి మండల అంబేద్కర్ కూడలిలో దళితుల హక్కులు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం సాధనకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు ఎమ్మార్పీఎస్ నాయకులు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాలు, వివక్షలు, హక్కుల హననాన్ని నిర్మూలించడానికి ప్రతి గ్రామంలోనూ అవగాహన సృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన మార్గమే సమానత్వ సమాజానికి దారి చూపుతుందని పేర్కొన్నారు.

సమాజంలో మన వర్గాల అభివృద్ధి కోసం చేసిన రాజ్యాంగ పరిరక్షణలను కాపాడుకోవాలి అని దళితులపై జరుగుతున్న దాడులు, హక్కుల ఉల్లంఘనలపై ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి చెయ్యాలని సమాజం విద్య ఆర్థిక రంగాలలో ముందు కెళ్లాలంటే యువత చైతన్యంతో ముందుకు రావాలి హితవు పలికారు.ప్రస్తుత పరిస్థితుల్లో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండించారు దళిత సమాజం ఐక్యంగా ఉంటే ఏ అన్యాయం జరిగినా ఎదుర్కొనే శక్తి ఉంటుందని తెలిపారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడికి నిరసనను తెలుపుటకు ఈనెల 17వ తేదీ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్ద ఎత్తున ఢిల్లీకి తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బొంకూరి కార్తీక్ మాదిగ, చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, గంగారపు రాజు మాదిగ, శనిగరపు వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 14

మహాబూబాబాద్ మండల పరిధిలో బ్రాహ్మణపల్లి పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం బాలల దినోత్సవం పురస్కరించుకొని ఎంపీ యుపిఎస్ బ్రాహ్మణపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో డీఈఓ గా బండారు ప్రణవి,ఎం ఈ ఓ గా వాసం వైష్ణవి,హెడ్ మాస్టర్ గా షేక్ రియా మెహక్, వీరితోపాటు 24మంది విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్



లాల్ నెహ్రూ కి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారవత్ భద్రు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకొని శ్రద్ధగా పాఠాలు నేర్చుకొని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల యొక్క ప్రగతికి, పాఠశాల అభివృద్ధికి తీసుకుంటున్న కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక ,మాడిశెట్టి సూర్య ప్రకాష్,గొట్టిముక్కల పవన్ రాజ్, రాచకొండ ఉపేందర్,కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గాదె రుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 14



మహాబూబబాద్ పట్టణ పరిధిలో గాదెరుక్మా రెడ్డి మెమోరియల్ హై స్కూల్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా స్వయం పాలన దినోత్సవన్నీ నిర్వహించరు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి లు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలపై కూడా అవగాహన ఉండాలని అన్నారు స్వయం పాలన దినోత్సవం లో పాల్గొన్న ఉపాధ్యాయుల అనుభవాలు వారికెంతో ఉపయోగపడతాయని క్రమశిక్షణతో కూడిన విద్య సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరిప్రసాద్ రఘు స్వామి వీరన్న ఉపేందర్ కపిలయ్య సరోజిని రాధిక సరస్వతి ఓసిమా శిరీష జోష్ణ అర్పిత రేణుక ఉమామ ప్రభావతి పూజిత వెన్నెల సుధారాణి పుష్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ దృష్టిలో మేము ఉన్నామా లేమా తుర్కా శకుల సంక్షేమ సంఘం జగిత్యాల

(జనసముద్రం న్యూస్ 15 నవంబర్ 2025)



మాజీ క్రికెటర్ మంత్రి పదవి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఫకీర్ దూదేకుల వర్గాల డిమాండ్లపై సంతకం చేశారు అది మంచి విషయం ఆ వర్గాలకు న్యాయం కావాలి కానీ మన తురక కాశకుల సంక్షేమం గురించి ఏమిటి అంటే మరీ బండలు కొట్టి చెమటోడ్చి జీవించే పత్తర్ పోడు తుర్కకాశ సమాజం ఎప్పుడు గుర్తింపు పొందుతుంది మన కష్టాలు మన ప్రాణాలు మన పోరాటం ఎప్పుడు ప్రభుత్వ దృష్టికి చేరుతాయి ప్రతి ప్రభుత్వం వచ్చిన వాగ్దానాలు చేస్తోంది కానీ మనం మాత్రం ఇంకా నీడలోనే ఉన్నాం ఇప్పుడు ప్రశ్నించాల్సిన సమయం వచ్చింది అసలు మేము ప్రభుత్వాల ప్రభుత్వాల దృష్టిలో ఉన్నామా లేక పక్కన పెట్టబడిన వాళ్ళమా అని జగిత్యాల జిల్లా తుర్కకాషకుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఉపాధ్యక్షులు సయ్యద్ హస్సేన్ అధ్యక్షులు షేక్ ఇమామ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# కోటగడ్డ ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 14



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కోటగడ్డ లో బాలల దినోత్సవం సందర్భంగా ఎంపీపీ ఎస్ కోటగడ్డ పాఠశాలలో బాలల దినోత్సవం తో పాటు పీటీమ్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులతో మమేకమై వారి అభివృద్ధి పై రోజు విద్యార్థులతో చర్చించాలని, వారితో ఇంటరాక్ట్ కావాలని విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక అంశాలు కూడా అవగాహన ఉండాలని కోరడం జరిగినది. ఈ సమావేశంలోనే విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గురునాథం మరియు ఉపాధ్యాయులు బిచ్చా నాయక్, రాము. ఏ ఏ పిసి చైర్మన్ మరియు సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

# ఘనంగా పాఠశాలలో బాలల దినోత్సవం...

### పదివేల విలువగల 400 విజ్ఞాన పుస్తకాలను అందజేత.. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం..

జన సముద్రం న్యూస్ 14 నవంబర్ బిజినపల్లి మండలం



బిజినపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈషా ఆస్పత్రి చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ యోజిత బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల 400 విజ్ఞానం, కథలు, అద్భుత హాస్య, బొమ్మల పుస్తకాలను చిన్నారులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో క్లాస్మేట్ క్లబ్ ద్వారా నిర్వహించిన వివిధ పోటీ విజేతలకు బహుమతి ప్రధానం క్లబ్ జిల్లా కోశాధికారి గాడి సురేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ గౌడ్,నివేదిత, కృష్ణయ్య ఆనంద్ , ప్రభాకర్,రమ్య, ఉపాధ్యులు నాగేశ్వరీ, స్వాతి, అలేఖ్య, అరుణ,పద్మ,క్లబ్ కోశాధికారి సూర్య కళ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

## ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

జగిత్యాల నవంబర్ 14 జన సముద్రం జిల్లా ప్రతినిధి






ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి పట్టణం,ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను ఈరోజు ఎస్పీ ప్రారంభించారు.

### ఈ సందర్భంగా గా ఎస్పీ మాట్లాడుతూ....

ప్రజల రక్షణకు,నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది అన్నారు.సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసుల ఛేదించడం లో ఆలస్యం జరిగేది,కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది" అని అన్నారు.

ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి,ఈరోజు కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని,సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు,చోరీలు, గొడవలు,రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు."కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు.కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. "ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం.ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి,రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయండి.

### పిడి ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 14




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక బట్టు అంజయ్య భవన్లో పిడిఎస్యు రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం గోడ పత్రికలను టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా విద్యార్థి లోకంలో తలలో నాలుకల విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న సంఘం పిడిఎస్యు అని కొనియాడారు. పిడిఎస్యు విద్యార్థి సంఘం తెలుగు రాష్ట్రాలలో ఎంతోమంది నాయకులను అందించిందని మరింత మందిని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దని తెలిపారు. ఉద్యమాల పుట్టిల్లు విప్లవాలకు ఓరుగల్లు గా పేరుగాంచిన వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే రాష్ట్ర మహాసభలు రాబోయే విద్యార్థి వ్యతిరేక విధానాలను మరింత ప్రజల్లోకి విద్యార్థి లోకంలోకి ప్రచారం చేయడానికి వేదిక కానున్నాయి. శాస్త్ర విద్యా సాధన కోసం సమసమాజ స్థాపన కోసం ఎంతోమంది నేలకొరిగిన ఆ భావజాలం కోసం ఆ లక్ష్యం కోసం ఇంకా ప్రగశీల విద్యార్థులు పోరాడుతూనే ఉన్నారని ఇటువంటి ఎంతో చరిత్ర కలిగిన విద్యార్థి సంఘం మహాసభలకు మేధావులు విద్యార్థులు విద్యాభిమానులు అందరూ ఈ మహాసభల విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నునావత్ సుస్మంత్ షేక్ షబ్బీర్ టౌన్ ఉపాధ్యక్షుడు బైరి దిలీప్ సహాయ కార్యదర్శి సంజయ్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

విప్లవ అభివందనాలతో...
షేక్ షబ్బీర్

# నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ, గుండె, నేత్రాలు, లివర్ పై ప్రభావం లిజీవనశైలి మార్పుతోనే అడ్డుకట్ట

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్.14

మహబూబాబాద్, జిల్లా లో

### నేడు ప్రపంచ డయాబెటిస్ డే




మధుమేహం.. (డయబెటిస్ లేదా షుగర్) వ్యాధి వేగంగా విస్తరిస్తోందని, దీని విషయంలో నియంత్రణ కోల్పోతే కళ్లు దెబ్బతింటాయని. కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు రావొచ్చు అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ పేర్కొన్నారు.

శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి కార్యాలయ ఆవరణలో ప్రపంచ డయబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ వ్యాధిగ్రస్తులలో లివర్, క్లోమగ్రంధి పనితీరు మందగించడం జరుగుతుందని, షుగర్ అధికమైనప్పుడు మానని పుండ్లు ఏర్పడి రక్తప్రసరణ తగ్గి కాలివేళ్లు, కాలును మోకాలి వరకు తీసేసిన సందర్భాలు అనేకం ఉన్నాయని అంతేకాక బీపీ కూడా వస్తుందని ఇలాంటి విషయాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు 1991 నుంచి నవబంర్ 14వ తేదీని వరల్డ్ డయాబెటిస్ డేగా ప్రకటించిందని ఆయన తెలిపారు.

జిల్లాలో వైద్యశాఖ ఆధ్వర్యంలో షుగర్ వ్యాధిపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని. జిల్లాలో ఇప్పటి వరకు 20,773 మందికి చికిత్స అందిస్తున్నామని పేర్కొంటూ, ఈ సం వత్సరం థీమ్ గా జీవిత దశలలో మధుమేహం అనే పేరుతో ప్రపంచ ఆరోగ్య సంస్థ కార్యక్రమాలు చేపడుతోందని ఆయన తెలిపారు. నిర్లక్ష్యం చేస్తే..

షుగర్ వ్యాధిగ్రస్తులు నిత్యం అప్రమత్తంగా ఉం డాలని. లేకుంటే రక్తనాళాల్లో ఆటంకాలు ఏర్పడొచ్చు, దాని ఫలితంగా గుండెపోటు రావోత్సాని. పక్షవాతం బారిన పడొచ్చుఅని తెలిపారు. వ్యాధి ఉన్న ప్రతి నలుగురిలో ఐదేళ్ల తర్వాత కంటి రెటీనా దెబ్బతినే అవకాశం ఉందని దీనినే డయాబెటిస్ రెటినోపతి అంటారని ఇందు వల్ల చూపు కోల్పోయే ప్రమాదం ఉందని పేరుకొన్నారు.

అసంక్రమణ వ్యాధుల ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఈ వ్యాధి రావడానికి ప్రధాన కారణం మారిన ఆహార అలవాట్లు, జంక్ ఫుడ్స్ తీసుకోవడం, శారీరకశ్రమ లేకపోవడం, కంప్యూటర్, టీవీలకు అతుక్కుపోతుండటం వల్ల ఊబకాయం వచ్చి తద్వారా షుగర్ కూడా వస్తోందని, అలాగే ఒత్తిడి కూడా మరో కారణం అని వంశపారంపర్యంగా రావొచ్చు అని తెలిపారు.

క్లోమగ్రంధిలో ఇన్సులిన్ ఉత్పత్తి జరగ డంలో హెచ్చు తగ్గుల వల్ల తిన్న ఆహార పదార్థాలు చక్కెరగా మారి రక్తంలో కలిసే ప్రక్రియలో ఆటం కాలు ఏర్పడి షుగర్ బారిన పడుతున్నారన్నారు.

### ప్రధాన లక్షణాలు

ఎక్కువగా దాహం. ఆకలి వేయడం, నీరసం, తరచూ మూత్రానికి వెళ్లడం, బరువు తగ్గడం, కొన్ని సందర్భాల్లో కంటి చూపు మందగించడం, గాయాలు త్వరగా మానకపోవడం, ఎక్కువ సేపు నిద్రపోవడం లాంటివి ప్రధాన లక్షణాలుగా వుంటాయని జబ్బు వచ్చిన తర్వాత బాధపడే కంటే రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మేలని, అందుకు ఆహారంలో మార్పులు చేసుకోవాలని శీతల పానీ యాలు, షుగర్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థా లకు దూరంగా ఉండాలని. ఒత్తిడి తగ్గించుకునేందుకు యోగా, ధ్యానం, వ్యాయామం చేయాలని. సకాలంలో నిద్రపోవాలని. పచ్చని ఆకు కూరలు, కాయకూరలు, పప్పులు ఆహారంలో ఎక్కువగా తీసుకోవాలని రీఫండ్ ఆయిల్స్ కు బదులు ఆరోగ్యకరమైన నూనెలు వాడాలని. సొంతంగా గానుగ పట్టించిన నూనెలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆయన తెలిపారు.

ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ ప్రత్యూష, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సిహెచ్ఓ సక్కుబాయి, ఆరోగ్య విద్యా బోధకులు, గీత, శారద, రామకృష్ణ, లోక్య, ఎన్‌హెచ్ఎం డిపిఓ నీలోహన, అశోక్, ప్రశాంత్, రమేశ్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# సంబరాలు నిర్వహించిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగిత్యాల నవంబర్ 14 జన సముద్రం జిల్లా ప్రతినిధి



జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద బాణా సంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేసి సంబరాలు నిర్వహించిన జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.మాజీ ప్రధాని జయంతి సందర్భంగా పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్ ,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,దాసరి లావణ్య ప్రవీణ్, దుమల రాజకుమార్ ,ఫిరోజ్, బిక్షపతి, శరత్ రావు,విగ్నేష్, జమీల్ ,గౌరిశెట్టి హరీష్ ,సలావుద్దీన్ మున్నా, ఫరూక్,జిలానీ,అహమ్మద్,మహేష్, నదీమ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.14)




జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మండల ఎంపీడీవో శ్రీనివాస్ మరియు ఏపీఓ,ప్రధానోపాధ్యాయులు,గ్రామా సెక్రటరీ,పాఠశాల సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయ

### 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు







జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లా కేంద్ర గ్రంథాలయం భువనగిరి నందు ఈ రోజు ప్రారంభమైనవి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి గారు జాతీయ పతాకావిష్కరణ చేసి జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి. తెలంగాణ తల్లి చిత్రపటానికి. పూలమాల వేసి వారోత్సవాలు ప్రారంభించారు అనంతరం జరిగిన వారోత్సవాల ప్రారంభ సమావేశానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ .శ్రీ ఎండి అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి అధ్యక్షత వహించినారు . ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ . A . భాస్కర రావు గారు హాజరైనారు. సమావేశ ప్రారంభానికి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతి దేవి చిత్రపటానికి. గ్రంథాలయ పితామహులు SR .రంగనాథన్ చిత్రపటానికి. పూలమాలంకరణ చేసినారు ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు గ్రూప్స్ కి సంబంధించిన పుస్తకాలు కొనుగోలు చేయాలని సూచించారు . అదేవిధంగా గ్రంథాలయానికి రావాల్సిన సెస్ బకాయిలు చెల్లించుటకు జిల్లాలోని మున్సిపాలిటీలకు గ్రామపంచాయతీలకు తగిన ఆదేశములు ఇస్తానని తెలిపినారు. అదేవిధంగా రూ.100/ చెల్లించి గ్రంథాలయంలో సభ్యులుగా చేరినారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి M సుధీర్ గారు . అతిథులుగా శ్రీ పోలిశెట్టి అనిల్ కుమార్. శ్రీ పోతంశెట్టి వెంకటేశ్వర్లు . శ్రీ మాటూరి బాలేశ్వర రావు . శ్రీ జంపాల అంజయ్య . కరిపే నరసింహారావు . సి అక్కినేనిపల్లి నరసింహారావు . శ్రీ పి శంకర్ రెడ్డి శ్రీ బట్టు రామచంద్రయ్య . సల్లావుద్దీన్ . కైరం కొండ వెంకటేష్ . వడిచెర్ల కృష్ణ యాదవ్. ఎండి మజార్ చల్ల గురుగుల రఘుబాబు గుగ్రాల శ్రీనివాసరావు మంగ ప్రవీణ్ పిట్టల బాలరాజు కొల్లూరు రాజు. నాగారం శంకర్ గారు. బర్రె నరేష్ ఎండి . ఉజయర్ .సాయిపాల్గొన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లాలోని గ్రంథాలయ ఉద్యోగులు రీడర్స్ భగయత్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో అతిధులందరిని శాలువతో సన్మానించనైనది.

# వైద్యసేవల్లో నిర్లక్ష్యం ఉండకూడదు పిహెచ్‌సీపై డీఎంహెచ్వో సమీక్ష

**పిహెచ్‌సీని సందర్శించిన డిఎంహెచ్వో ఎ అప్పయ్య**
**రేబిస్ వ్యాక్సిన్ స్టాక్ ప్రతినెల 25%-30 కాటు కేసులు**
**పీఎస్సీల్లో ఓపికతో సేవలందించాలని డిఎంహెచ్వో ఆదేశాలు**
**ప్రజల సమస్యలు శ్రద్ధగా విని సేవలు అందించాలి**
**పిహెచ్‌సీల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి**
**ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలి**
**కుక్క-కోతి కాటు కేసులు పెరుగుతున్నాయివ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలీ**
**పల్లె దవాఖాన-పిహెచ్‌సీ వైద్యులు అందుబాటులో ఉండాలి**





**ఎల్కతుర్తి పిహెచ్‌సీలో శుభ్రత, సేవా నాణ్యతపై సమీక్ష**

ఎల్కతుర్తి 14 నవంబర్ (జనసముద్రం)
ఎల్కతుర్తి మండలం కేంద్రంలో నీ ఆరోగ్య కేంద్రంలో హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ ఏ. అప్పయ్య ఆరోగ్య సమస్యలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు (పీఎస్సీలు) వచ్చే ప్రజలతో ఓపికగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా విని, అవసరమైన చికిత్సా సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.శుక్రవారం ఎల్కతుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అవుట్‌పేషెంట్ రిజిస్టర్‌ను పరిశీలించి, రోజూ ఎంతమంది రోగులు వస్తున్నారు, ఏ విధమైన సమస్యలతో వస్తున్నారు అనే వివరాలు వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.రేబిస్ వ్యాక్సిన్ స్టాక్‌ను కూడా పరిశీలించిన డిఎంహెచ్వో, నెలసరి సగటు లెక్కలను తెలుసుకున్నారు. ప్రతినెల 25–30 మంది కుక్క కాటు, కోతి కాటు కేసులు నమోదు అవుతున్నట్లు వైద్యాధికారి సమాచారం ఇచ్చారు. ప్రధాన రహదారికి సమీపంలో ఉండటం వల్ల వ్యాక్సిన్ కోసం, ఇతర ఆరోగ్య సమస్యల కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ తక్షణం అవసరమైన సేవలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు.

పిహెచ్‌సీ భవనం పైన పరిశీలించిన డాక్టర్ ఎప్పయ్య, కాంటింజెంట్ వర్కర్‌కు ఎప్పటికప్పుడు శుభ్రతను పాటించాలని, మొక్కలు పెరగకుండా, నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.వైద్యా

ఆధికారులతో పాటు పల్లె దవాఖాన వైద్యులు అందుబాటులో ఉండటం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం

లో ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇకతదార్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్, డెమో వి. అశోక్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణదాసు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14:
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులులై పాఠశాలలో పాఠాలను బోధించి స్వయం పాలన దినోత్సవంను వేడుకగా నిర్వహించారు. పాఠాలను బోధించి కొత్త అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్




మాట్లాడుతూ పిల్లలు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించడానికి పట్టుదలతో కృషి చేయాలని కోరారు. ఉన్నత విద్యావంతులై మీ ఆశయాన్ని నెరవేర్చుకోవాలని కోరారు.మన దేశానికి తొలి ప్రధానిగా పని చేసిన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కె. రమాదేవి, ఎం. విజయలక్ష్మి, జి. సంధ్యారాణి, కె. పద్మ, కె. రమేష్, జి. చక్రదర్, డి. సహదేవ్, ఎన్. నవీన్ కుమార్, గోపగాని రవీందర్, ఎం. సత్తిరెడ్డి, ఎస్. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ స్మైలీ డి.జీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి , పిడిఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14:
దాడిని ఖండిస్తూ మంచిర్యాల జిల్లా లో స్మైల్ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ దిష్టిబొమ్మ దగ్ధం.పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ పై భౌతిక దాడి చేసి, దూషించిన స్మైలీ డి.జీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మ చర్యను ఖండిస్తూ ఈరోజు పి .డి.ఎస్.యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గుర్రం అజయ్ మర్రి మహేష్ లపై అనగా 12.11.2025 అనగా బుధవారం ఉదయం 11 గంటల సమయంలో కుమ్మరపల్లి పరిధిలో డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ జిల్లా కేంద్రంలో జరగబోయే పి.డి.ఎస్.యూ రాష్ట్ర 23వ మహాసభల ప్రచార నిమిత్తం స్మైలీ డి.జీ స్కూలుకు వెళ్ళిన పిడిఎస్ యు విద్యార్థి నాయకులపై పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ వర్మ అసభ్యకర పదజాలంతో దుర్భాషలాడుతూ దురుసుగా మాట్లాడుతూ ఎవడ్రా మీరు ఎందుకు వచ్చారు వెళ్ళండి లంజా కొడుకులారా అంటూనే ఎస్సీ, ఎస్టీ




కులాల సంఘాల నాకొడుకులు వస్తున్నారు. అంటూ వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడుతూ విద్యార్థి నాయకులపై భౌతిక దాడికి దిగాడు స్కూల్లో ఉన్న వినప రాడ్డుతో దాడి చేసి మర్రి మహేష్ ని అత్యంత తీవ్రంగా గాయపరిచాడు దాడిని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం కులం పేరుతో దూషించి దాడి చేసిన స్మైలీ డీజీ స్కూల్ చైర్మన్ శ్రీనివాస్ వర్మపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. స్మైలీ పాఠశాలకు ఒక బ్రాంచ్ కి మాత్రమే పరిమిషన్ ఉంటే రెండు బ్రాంచీలు ఓపెన్ చేసి అక్రమంగా దందాలకు పాల్పడుతున్నారు. నిజాయితీగా విద్యార్థుల హక్కుల కోసం 50 సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నామని అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రాల్లో ప్రైవేటు విద్యాసంస్థలు కనీసం నియమ, నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలను ఫీజులను వసూలు చేస్తున్న ప్రభుత్వ విద్యాధికారులు ఎంఈఓ, డీఈవో, ఉన్నత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా వారు ఇచ్చే కాసులకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నారు.తక్షణమే జిల్లాలో ఉన్న పర్మిషన్ లేని పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆ యాజమాన్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థి సంఘం నాయకులపై అక్రమంగా పెట్టిన తప్పుడు కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు పి సికిందర్ నాయకులు వంశీ అంజి శంకర్ కార్తీక్, శివ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్లో కాంగ్రెస్ నాయకుల విజయోత్సవ సంబరాలు

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్ 14)జనసముద్రం న్యూస్ బీబీనగర్
మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబురాలను బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు.బీబీనగర్ పట్టణంలోని పోచంపల్లి చౌరస్తా దగ్గర టపాకాయలు కాల్చి మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలియచేసి సంబరాలు చేసుకున్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటది అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కాసుల ఆంజనేయులు



గౌడ్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,నాయకులు నారగోని మహేష్,సామల వేణు,పంజాల శ్రీనివాస్ గౌడ్,బెండే ప్రవీణ్,టంటం రాఘవేందర్, కాసుల రఘునందన్ గౌడ్,ఉప్పలంచి శ్రీకాంత్,పొట్ట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ జోహార్ నెహ్రూ గారి 158 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు...

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:
పండిత్ జోహార్ నెహ్రూ గారి 158 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు ఎండి అవే చిష్టి గ్రంథాల చైర్మన్ బర్రె జాంగిర్ మీరు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని పండిత్ జహాలర్ గారు పేదల కోసం కాంగ్రెస్ పార్టీ పేదల కోసం




అనేకమైనటువంటి కార్యక్రమాలు నిర్వహించినటువంటి పన్నీర్ జహాలని ఎవరు గారు మన ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టు పంచవర్ష ప్రణాళికలను తీసుకోవచ్చి భారతదేశాన్ని అభివృద్ధి పథకంలో నడిపించడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందించినటువంటి పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టి దాని ద్వారా ముందడుగు వేయడానికి తోడ్పడుతుందని చెప్పిన వ్యక్తి నీటి బాలలే రేపటి పౌరులు మన యొక్క దానంతోని భారత దేశ అభివృద్ధి పథకంలో నడిపించినటువంటి వ్యక్తి పండిత్ జవహర్లాల్ నెహ్రూ గారిని వారు కొనగలరు ఈ కార్యక్రమంలో ఎండి మదర్ చల్ల గురుకుల రఘుబాబు పిట్టల బాలరాజ్ బర్రె నరేష్ పడిగల ప్రదీప్ గ్యాస్ చిన్న గుమ్మడేల్లి రమేష్ శంకర్ పోలిశెట్టి అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలో ఘనంగా బాలల దినోత్సవం

జన సముద్రం న్యూస్ 14 నవంబర్ బిజినపల్లి మండలం
బిజినపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందువిద్యార్థులు నెహ్రూ పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుమతి గారు, ఈ రోజు ఒక గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మన భారత దేశం అంతట కూడా పిల్లలు అందరూ నెహ్రూ పుట్టిన రోజు



వేడుకలు జరుపుకుంటారు.ఆ మహానుభావుడు మనకు మొదటి ప్రధాన మంత్రి కావడం గొప్పగ విశేషం అని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అందరూ పాల్గొని పిల్లలతో ఆటల పాటలతో ఎంతో ఆనందంగా ఉత్సాహంగా చాచా నెహ్రు పుట్టినరోజులు జరుపుకున్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**కలెక్టర్ పమేలా సత్పతి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్, నవంబర్ 14
ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. డెలివరీ రూమ్, వార్డులు,




మందులు ఇచ్చే గది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడున్న పేషంట్లను వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. అవసరమైన మందులు సిబ్బంది అందిస్తున్నారా అని తెలుసుకున్నారు.సౌకర్యాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తనకు సూచించారు. చికిత్స, పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారి ఆధార్, ఫోన్ నెంబర్ తీసుకోవాలన్నారు.ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు చేసుకునే వారి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఆరోగ్య మహిళ కింద 76 మంది పరీక్షలు చేసుకున్నట్లు కలెక్టర్ కు సిబ్బంది వివరించారు.రికార్డులను సరిగా మెయింటెన్ చేస్తూ ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

# విజయోత్సవ సంబరాలు నిర్వహించిన జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నేతలు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 14
తెలంగాణలోని ప్రజాపాలన పై నమ్మకంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజా




ముజఫర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకోవాలని జరిగింది ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుభాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మచ్చ శంకరయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీరా నందు నాయక్, మామిడిపల్లి ఇందయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్మత్ ఖాన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి గణేష్, దాముక కరుణాకర్, ముత్యం సతీష్, పాదం రాకేష్, దుర్గం గంగాధర్, పద్మారావు, శేషు రావు,ప్రదీప్. బెదద సత్తయ్య, లాకావత్ తిరుపతి, గాజుల సత్తయ్య, సోషల్ మీడియా మండాడీ ననేశ్వర్,షాకీర్ అలీ, బోడ రవి నాయక్, మహమ్మద్, చంద్రయ్య, నాయిని రమేష్, వాసాల భాస్కర్, కంప సుధీర్ కుమార్, ధర్మ నాయక్, ఈర్నాల గంగన్న, షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు

# శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి

## దర్శించుకున్న కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఎల్లారెడ్డిపేట (నవంబర్ 14 )**

ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలోని శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి ని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు,శివాలయంలో ఉదయం ఆరు గంటలకు సుప్రభాతం నిత్యపూజ 8 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం 9 గంటలకు రుద్ర పంచసూక్త హవనం ఉదయం 11 గంటలకు సువాసిని స్త్రీలచే సామూహిక కుంకుమార్చనలు కన్నుల పండుగ గా నిర్వహించారు, హంపి పీఠాధిశులు విద్యారణ్య విరుపాక్ష పరమహంస పరివ్రాజకా చార్యులు శ్రీ





శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వాముల వారి కర కమలములచే అనుగ్రహ భాషణం చేశారు, అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు మూల మంత్ర హవనం సాయంత్రం 5:00 ధాన్యాదివాస చెయ్యాలి వాస పుష్ పుష్ప ఆదివాసముల పూజ ఆరు గంటలకు స్వామివారి ఎదుర్కోలు ఉత్సాహం బ్రహ్మశ్రీ రాచర్ల రఘురాం శర్మ బ్రహ్మశ్రీ రామకోటి రామచంద్ర శర్మ పర్యవేక్షణతో వైభవంగా జరిగింది,ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులకు కేకే మహేందర్ రెడ్డి 10 వేల రూపాయలు అందజేశారు,స్వామివారిని దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్, బండారి బాల్రెడ్డి, ఉప్పుల రవీ , రవి గుప్తా కంచర్ల రాజు గంట బుచ్చా గౌడు లకు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి జ్ఞాపికలను ఆలయ కమిటీ వారు అందజేశారు, మరియు రాజన్నపేట గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ప్రజా కవిసింహం అందెశ్రీకి నివాళి

**కవియిత్రి కొమ్ము వరలక్ష్మి జనసముద్రం న్యూస్ నవంబర్ 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి**

తెలంగాణ ప్రజా చైతన్యానికి అగ్నికణం, ఉద్యమ గేయాలకు ఊపిరి, కార్మికుల కష్టాలకి శబ్దం, సమానత్వ స్వప్నానికి స్వరంఅలాంటి విభిన్న గుణాల సమాహారం ప్రజా కవి అందెశ్రీ."పాలకుల గుండెల్లో పదునైన అక్షరం, ప్రజల గుండెల్లో మనుగడ కాపాడే జ్యోతి" అంటూ ఆయన రాసిన గీతలు ఉద్యమానికి ఇంధనంగా మారాయి. అసమానతలకు తలవంచని దీరోదాత్త కవిత్వం, మానవత్వాన్ని మేల్కొల్పే అక్షర శిల్పం, తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించిన జనగీతం ు ఇవన్నీ అందెశ్రీ కలానికి మాత్రమే సాధ్యమైన అద్భుతాలు. ఆయన రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం కోట్ల గొంతుకలను ఏకం చేసి జాతీయతకు కొత్త నిర్వచనం ఇచ్చింది. మాటై, పాటై, అహంకారాన్ని అగ్గిపిడుగులా పలికించే ఆ కవిత్వమే ఆయనను ప్రజల హృదయాల్లో అమరుడిగా నిలబెట్టింది.

### పేదరికం నుంచి ప్రజా కవిత్వ శిఖరానికి

1961 జూలై 18న సిద్ధిపేట జిల్లా మద్దూరు మండలం రేపర్తిలో దళిత కుటుంబంలో బొడ్డయ్య%-%ఎల్లవ్వ దంపతులకు జన్మించిన అందెశ్రీ, బడికి దూరంగా బర్రెలు మేపుతూ



పెరిగాడు. తరువాత జీవనోపాధి కోసం భవన నిర్మాణ కూలీ పనులు చేస్తూ నిజామాబాద్ చేరాడు. అక్కడ ఆశుకవిత విన్న శృంగేరి శంకర మహారాజు ఆశ్చర్యపడి "నువ్వు శ్రీతో సమానుడు" అంటూ గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించి ఎల్లయ్య అనే అసలు పేరును "అందెశ్రీ"గా మార్చి ఆశీర్వదించారు. ఆ పేరే తరువాత అక్షరప్రపంచంలో చిరస్మరణీయం అయింది. ఒక బస్సు ప్రయాణంలో కవితా ధోరణితో మాటలాడిన అందెశ్రీని గమనించిన ఓ పెద్దాయన, "ఆస్తులు లేకపోయినా సరే, సాహిత్యమే నీ సంపద" అంటూ తన కుమార్తె మల్లికను ఆయనకు వివాహం చేశాడు. ఈ సంఘటన ఆయన జీవిత కథలో ఓ అద్భుతమైన మలుపు.

### ఆపత్కాలాల్లో నిలిచిన మానవ సంబంధాలు

పేదరికం చుట్టుముట్టిన రోజుల్లో రెండవ కుమారుడిని కోల్పోయిన తీవ్ర వేదనలోనూ ఆయన కలం ఆగలేదు. ఆ సమయంలో హోమియో వైద్యుడు రామకృష్ణ, స్నేహితుడు ఎలమంచిలి శేఖర్ చేసిన సహాయం ఆయనను కష్టాల కెరటాలనుంచి బయటకు తీసింది. "శోకం నుంచే శ్లోకం పుడుతుంది" అని ఆయన గర్వంగా చెప్పుకునేవాడు.

హైదరాబాద్‌లో తాపీ మేస్త్రిగా పనిచేస్తూ సాయంత్రాలు కొత్త పాటలు రాసి, వెంటనే పత్రికా మిత్రులకు వినిపించే అలవాటు ఆయన సాహిత్య పట్ల ఉన్న శ్రద్ధను చూపిస్తుంది. వేదిక మీదకు రావడానికి మొహమాటపడే వినయమే ఆయన వ్యక్తిత్వ సౌందర్యం.ఒకసారి మొబైల్ ఫోన్లో కవిత చదువుతున్నప్పుడు ఫోన్ ఆఫ్ కాగా, చిరునవ్వుతో "ఈ ఫోన్లో ఎలా చదువుతారబ్బా నేను మాత్రం తెల్ల కాగితంపైనే రాస్తాను" అన్న సంఘటన ఆయన కవిత్వం ఎంత హృదయానికిదగ్గరగా ఉండేదో తెలుపుతుంది.ఉద్యమ కవి ు ప్రజల హృదయంలో చిరస్థాయిగా

అందెశ్రీ లేరన్న లోటు తెలంగాణకు ఎన్నటికీ తీరదు. కానీ ఆయన రాసిన పాటలు, ఆయన పోరాటం, ఆయన మనసు ు ఇవన్నీ ఆయనను అజరామరుడిని చేశాయి.కవి లేడు, కానీ కలం ఉంది.మనిషి మాయమయ్యాడు, కానీ మాట మిగిలింది.ఆ మాటే ఈ నేలను, ఈ ప్రజలను, ఈ ఉద్యమాన్ని చిరకాలం ప్రేరేపిస్తుంది.

ప్రజా కవి అందెశ్రీకి శతశత నమనాలు.నిన్ను మరువదు ఈ తెలంగాణ.

# ఘట్కేసర్ లో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.14)**

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ కేంద్రంలో ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ పై గెలుపొందిన సందర్భంగా విజయోత్సవ సంబరాలతో బాణాసంచ కాల్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్,సహకార బ్యాంకు మాజీ డైరెక్టర్ బొక్క



ప్రభాకర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్,రహీం,వీబీ వెంకట్ నారాయణ ముదిరాజ్,డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్
బొక్క సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కే.నాగరాజు ముదిరాజ్,బొక్క ప్రభాకర్ రెడ్డి,ఘట్కేసర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మేకల దాసు,ఈడబ్ల్యూఎస్ కాలనీ అధ్యక్షులు కేశవ పట్నం ఆంజనేయులు,కోశాధికారి పి.శశిధరన్,బి బ్లాక్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్ కుమార్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి,ఉపాధ్యక్షులు రఫీయుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం శ్రీనివాస్,అంకుశాపూర్ మాజీ సర్పంచ్ రామలింగం గౌడ్,అధ్యక్షులు గంగి శంకర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క సత్తి రెడ్డి,వేముల గోవర్ధన్ గౌడ్,జి నరసింహా,కట్ట సుధాకర్ రెడ్డి,నాయకులు బొక్క నర్సింహా రెడ్డి,గోరకంటి రవీందర్,కడపోల్ల రాజు,చందు,సత్యనారాయణ,కిరణ్,ప్రవీణ్

# సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి తాడ్వాయి మండలం దుబాసి సుధాకర్ నవంబర్ 14**

### జూబ్లీహిల్స్ విజయం తో ప్రజాస్వామ్యం గెలిసింది

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ గెలవడం తో ప్రజాస్వామ్యం గెలిసింది అని తెలంగాణ లో ప్రజలు అభివృద్ధి కి మద్దత్తు ఇస్తున్నారు అని నిరూపించండం జరిగింది అని భవిష్యత్తు లో కేంద్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని కొన్ని చోట్ల బీజేపీ ప్రభుత్వం ఎలక్షన్



కమిషన్ తో కుమ్మక్కు అయింది అని ఓట్ చోర్ పాల్పడుతున్నారని సామాన్యుల ఓట్లు తీసేసారు బీజేపీ వారు దొంగ ఓట్లు నమోదు చేసి గెలిస్తున్నారు అని, తెలంగాణ లో మళ్ళీ వచ్చేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకం లకు ఆకర్శితులు అవుతున్నారు అని బీజేపీ బిఆర్ ఎస్ ఒకటే అని నిరూపితం అయింది అని అన్నారు

# ఆమనగల్లులో అంబరంటిన్న కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ 25 వేల మెజారిటీతో ఘన విజయం సాధించడం పట్ల



ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్. ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా నినాదాలు చేస్తూ..డ్యాన్సులు చేశారు. స్వీట్లు తినిపించుకొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, ఖలీల్, ఖాదర్ ఖాద్రి, ఖాదర్. విజయ, ఎంగిలి ప్రసాద్, బాబా, రాఘవేందర్, కుమార్ గౌడ్. మెకానిక్ బాబా, కాలే మల్లయ్య. శేఖర్ గౌడ్, వస్పుల శ్రీకాంత్, నాజర్, సురేష్ నాయక్, హరిలాల్. కొండల్ రెడ్డి, డిగ్రీ కృష్ణ ,పత్తి నాయక్ ,రాజు ,రవి ,రఫీ ,జగదీష్ కృష్ణ యాదవ్, గోపాల్, తయ్యప్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**జన సముద్రం న్యూస్ 14 నవంబర్ బిజినపల్లి మండలం**

బిజినపల్లి మండల కేంద్రానికి చెందిన బోనాసి పెద్ద సుబ్బయ్య.54. అనే వ్యక్తి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్. శుక్రవారం నాడు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారువారి వెంట బోనాసిరాజు, జి రాములు, జీవరత్నం, కృష్ణయ్య, గుంపాల లక్ష్మమ్మ, కరిగల్ల కురువమ్మ, సుజాత తదితరులు ఉన్నారు.



# సమాచార హక్కు చట్టం సాధన కమిటి గ్రామ కమిటీ ల నియామకం





**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్ 14**

హుజురాబాద్ లో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామ ఉపాధ్యక్షుడిగా రెడ్డబోయిన చిరంజీవి,మరియు రంగాపూర్ గ్రామ ప్రధాన కార్యదర్శిగా బొడ్డు కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నియామకం పట్ల వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం హుజూరాబాద్ లో బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.తమ నియామకాలకు మద్దతిచ్చిన రంగాపూర్ గ్రామ అధ్యక్షుడు బండ నరేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించిన భువనగిరిలో బాణసంచా కాల్చి మిఠాయిలుపంపిణీ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గణ విజయం సాధించిన సందర్భంగా భువనగిరిలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిన భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు భువనగిరి పట్టణంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తాలో విజయోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు లైబ్రరీ చైర్మెన్ ఆవేస్ చిస్తీ గార్లు బాణాసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు అదేవిధంగా స్వీట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది రానున్న రోజుల్లో లోకల్ బాడీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు కైవసం





చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఉదాహరణకు జూబ్లీ ఎన్నికలు అని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను చూసి ప్రజలు ఓట్లు వేశారని ఆయన అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ సేవాద జిల్లా అధ్యక్షుడు శ్యామల రవీందర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగల ప్రదీప్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లగుండ్ల రఘుబాబు సల్లవుద్దిన్ మహమ్మద్ రఫీ, ఎండి మజార్ నాగారం శంకర్ పెంట ప్రవీణ్, పోకల యాదగిరి మంగ ప్రవీణ్ రమేష్ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాం శీను శంకర్, సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిన్ సమాధాన్ (వన్ టైం సెటిల్మెంట్)- 2025-2026, 31 డిసెంబర్ 2025 వరకు అవకాశం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14:**

భీమారం మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకోని చెల్లించనీ మొండి బకాయి దారులు రిన్ సమాధాన్ - వన్ టైం సెటిల్మెంట్ పథకాన్ని వినియోగించుకోని రుణవిముక్తులు కావాలనీ భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి , పర్యవేక్షణ అధీకారి వి.రామచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు, ఈ రిన్ సమాధాన్ వన్ టైం సెటిల్మెంట్ పథకం డిసెంబరు 31 వరకు ఉంటుంది అనీ , అర్హులైన మొండిబకాయి దారులు పూర్తి వివరాల కోరకు నేరుగా బ్యాంకులో సంప్రదించాలనీ తెలిపారు, మరియు పంట ఋణాలు పోందిన రైతు ఖాతాదారులు సక్రమంగా చెల్లించి రినివల్ చేసుకోవాలనీ వారు తెలిపారు, సంవత్సరం లోపు క్రాప్ లోన్ రినివల్ చేసుకునే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీకి అర్హులు అనీ వారు తెలిపారు మరియు, రైతు ఖాతాదారులు బ్యాంకు ల ద్వారా అందించే రుణాల ను సద్వినియోగం చేసుకోని వారి కుటుంబ ఆర్దిక అభివృద్ధి కి తోడ్పడాలనీ వారు పిలుపునిచ్చారు.

## చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన యం.ధారు నాయక్





**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 14**

స్వాతంత్రం సమరయోధులు, భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.ధారు నాయక్ ఘన నివాళులు అర్పిస్తూచిన్నారులకు, బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెద్దఆవుటపల్లిలో సిడ్నీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు





**పెద్దఆవుటపల్లి,నవంబర్14,జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా,ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లిలోని సిడ్నీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు చిల్డ్రన్స్ డే (బాలల దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ యాక్టివిటీస్ (క్రీడా కార్యకలాపాల) కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా వివిధ క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.

ఎల్‌కెజి నుండి 7వ తరగతి వరకు విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు.

వివిధ క్రీడాంశాలలో ప్రతిభను కనబరిచి, విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు.

విజేతలకు బహుమతులను క్లాస్ టీచర్స్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిడ్నీ స్కూల్ ప్రిన్సిపాల్ మార్గ రైట్, స్కూల్ టీచర్స్, స్కూల్ సిబ్బందితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపి, చిల్డ్రన్స్ డేన చిరస్మరణీయంగా మార్చాయి.

## చిల్డ్రన్స్ డే సందర్భంగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మల్లయ్య నాయక్





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ స్వాతంత్రం సమరయోధులు, భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి, స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తూ చిన్నారులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ చేయకూడదని కోటి సంతకాల సేకరణ

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 14**



చింతలపూడి మెరకవీధిలో జిల్లా మున్సిపల్ విభాగ అధ్యక్షులు,మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని ఆపాలని ప్రజలకి వివరిస్తూ సంతకాల సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ విభాగ ప్రధాన కార్యదర్శి ఆతుకూరి సుబ్బారావు ,ట్రేడ్ యూనియన్ నాయకులు ముల్లగిరి ఇమ్మానియేల్ ,క్రిస్టియన్ మైనార్టీ నాయకులు కాటూరి ఏలియా ,జిల్లా యూత్ విభాగ ప్రధాన కార్యదర్శి రామ్ రాజ్ నాయక్ ,నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు కాంతారావు కమిటీ మెంబర్స్ బొల్లం రామారావు ,వాడపల్లి చల్లారావు ,పరసా కిషోర్ టౌన్ సోషల్ మీడియా కన్వినర్ రెబ్బ గోపినాథ్,తదితరులు వెళ్లి వివరించడం జరిగింది.

## చెన్నకేశవ నగర్ కాలనీలోని ఐదవ వార్డులో జరిగిన ఇంటింటి ఆరోగ్య సర్వే



**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని చెన్నకేశవనగర్ కాలనీలో గల ఐదో వార్డులో శుక్రవారం ఏఎన్ఎం మేడంలు ఇంటింటి సర్వే చేసి ప్రతి ఒక్కరిని వాళ్ల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పటం జరిగింది.

ఈ సందర్భంగా వారు ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వే కార్యక్రమంలో ఐదో వార్డు టీడీపీ నాయకులు ఆలేటి వాసు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణం లో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 14**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం , జడ్పీ బాయ్స్ హైస్కూల్ (పిడబ్ల్యూడి కాలనీ), జడ్పీ గర్ల్స్ హైస్కూల్(రైలు గేట్ వద్ద), అప్పర్ ప్రైమరీ స్కూల్ (గడియార స్తంభం సెంటర్) నందు 17-11-2025 నుండి 26-11-2025 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించబడును. కావున ప్రజలందరూ కూడా ఈ ఆధార్ సంబంధిత సేవలను ఉపయోగించుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

AADHAAR

## ప్రజా సమస్యల పరిష్కారంలో నాలుగవ స్థానం : యార్లగడ్డ








**గన్నవరం నియోజకవర్గం ఇంచార్జ్ జనసముద్రం ప్రతినిధి సురేష్**

రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారంలో గన్నవరం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాల్సిందని సాంకేతిక కారణాలతో నాలుగో స్థానానికి పరిమితం అయ్యిందని ప్రభుత్వ విప్ గన్నవరంఎమ్మెల్యేయార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించాలనిసంబంధితఅధికారులనుఆదేశించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో నియోజకవర్గంలోని అధికారులు సక్రమంగా పనిచేయడం వల్లే నాల్గవ స్థానం సాధ్యమైందని ఈ సందర్భంగా అధికారులను అభినందించారు. గన్నవరం నియోజకవర్గంలో మొదటిసారి నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో 1500 అర్జీలు రాగా, తదుపరి 450 అర్జీలు, శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 145 అర్జీలు వచ్చినట్లు వివరించారు. ఈవిధంగా ప్రజల నుంచి అర్జీలు తగ్గుతుండటాన్ని బట్టి చూస్తే సమస్యల పరిష్కారంలోముందంజలోఉన్నట్లు భావించాలన్నారు. నిధులతో సంబంధం లేని అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు సమర్థవంతంగా పనిచేస్తేనే గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలన్నీ ఆన్ లైన్ చేస్తున్నామని, వీటిపై ప్రభుత్వం ఆడిట్ నిర్వహిస్తుందని ప్రతి అర్జీదారునికి ఫోన్ చేసి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పనితీరు బాగుందని యార్లగడ్డ కితాబిచ్చారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నియమించిన కమిటీ సత్వరమే పని ప్రారంభించాలని సూచించారు. నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో సరైన మీటింగ్ హాల్ లేకపోవటం ఇబ్బందిగా ఉందని మీటింగ్ హాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షాహిద్ బాబు, గన్నవరం ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ల సూర్యం, బాపులపాడు, గన్నవరం, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు వరుసగా దయ్యాల రాజేశ్వరరావు, గూడపాటి తులసి మోహన్, కొలుసు రవీంద్ర, టిడిపి నాయకులు ఎఎంసి వైస్ చైర్మన్ కొండేటి వెంకటేశ్వరరావు, మద్దినేని వెంకటేశ్వరరావు, కొమ్మారెడ్డి రాజేష్, గన్నవరం ఇంచార్జి సర్పంచ్ పాలడుగు నాని, తాహసిల్దార్ శివయ్య, ఎంపీడీవో స్వర్ణలత, జాస్తి శ్రీధర్, బోడపాటి రవి, బుస్సే నాగప్రసాద్, పుట్ట సురేష్, పడమట రంగారావు, మేడేపల్లి రమ, దాసరి మహేష్ జనసేన నాయకులు రవి వర్మ, బీజేపీ నాయకులు, చందు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూర్ సెయింట్ ఆంథోనీస్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవం

**ఆత్కూర్ నవంబర్ 14 జనసముద్రం ప్రతినిధి సురేష్**

కృష్ణాజిల్లా, ఉంగుటూరు మండలం, ఆత్కూర్ గ్రామంలోని సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బాలల దినోత్సవాన్ని (చిల్డ్రన్స్ డే) అంగరంగవైభవంగానిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రావిజినల్ సుప్రియర్ సిస్టర్ ఆర్తి హాజరయ్యారు, పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేకంగా ఈ వేడుకలను ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయుల నృత్యాలు, స్కిట్‌లతో సందడి

ఈ సందర్భంగా సెయింట్ ఆంథోనీస్ స్కూల్ ఉపాధ్యాయులందరూబాలలను ఉత్సాహపరిచేందుకు ప్రత్యేకంగానృత్య ప్రదర్శనలు,స్కిట్లను ప్రదర్శించారు.



ఉపాధ్యాయులు చేసిన ఈ ప్రదర్శనలు పిల్లలను ఎంతగానో అలరించాయి.

అనంతరం, విద్యార్థుల కోసం వివిధ గేమ్స్, యాక్టివిటీస్ నిర్వహించడం జరిగింది.



ఈ క్రీడాంశాలలో, ఆటల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు.

## లక్కిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం ముఖ్యఅతిథిగా ఎర్రగోళ్ల రెడ్డయ్య యాదవ్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 14**

నవంబర్ 14 న బాలల దినోత్సవం సందర్భముగా లక్కిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠ శాలలో భారత మొదటి ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తున్న రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ యర్రగొల్ల రెడ్డెయ్య, మండల బి. సి. నాయకులు విజయభాస్కర్

బాలలదినోత్సవం సందర్భముగా వారు మాట్లాడుతూ, భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి నాడు బాలల దినోత్సవం జరుపుకోవడం అనవాయితీగా, వస్తున్న కార్యక్రమం నేటిపిల్లలు మంచి క్రమశిక్షణతో ఉపాధ్యాయులు నేర్పే విద్యా బుద్దులు నేర్చుకోని మీబంగారు భవిషత్ కు బాటలు వేసుకొని భారత శక్తిగా ఎదగాలని ఉన్నతమైన స్థానాల్లో నిలవాలని కోరారు, అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అమరావతి అధ్యాపకులు వేమిరెడ్డి సుబ్బారెడ్డి,



రాధమ్మ, సువర్ణ,విజిలెన్స్ మ్యానటరింగ్, మెంబర్ రాజశేఖర్,ముక్తియార్, స్కూల్ కమిటీ మెంబర్లు గంగాధర్,అభిద్ అలీఖాన్, ఉపాధ్యాయ బృందం మొదలగువారు పాల్గొన్నారు

## జాతీయ రహదారి63 వెంబడి ముళ్ళ పొదల తొలగింపు,

### జనసముద్రం న్యూస్ వార్తకు స్పందించిన భీమారం ఎస్సై కె. శ్వేత,






జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
epaper.janasamudram.com
07 Nov 2025 - Page 4 www.janasamudram.com WhatsApp @ +91 94941 84136

అధ్వానంగా జాతీయ రహదారి 63,

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 6:

మంచిర్యాల–చెన్నూర్ ప్రధాన రహదారి లో భీమారం మాంతమ్మ ఆలయం వద్ద వాగుపై ఉన్న బ్రిడ్జిని గత కొన్ని రోజుల క్రితం లారీ ఢీకొనడంతో ధ్వంసం అవ్వడంతో దానిని పునర్నిర్మించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదని , జాతీయ రహదారిపైకి పైకి చెట్ల కొమ్మలు రావడంతో ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే జాతీయ రహదారుల అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

**జనసముద్రం న్యూస్ ,నవంబర్ 14 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

మంచిర్యాల– చెన్నూర్ జాతీయ రహదారి పై భీమారం మాంతమ్మ ఆలయం వద్ద ఉన్న వంతెన పైఇరువైపులాచెట్లుఏపుగాపెరగడంతోవాహనదారులు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని జనసముద్రం న్యూస్ పత్రికలో ఈ నెల 7న అద్వాన్నంగా జాతీయ రహదారి అనే శీర్షికకు భీమారం ఎస్సై కే. శ్వేత స్పందించారు.

శుక్రవారం బీమారం ప్రధాన రహదారి మాంతమ్మ ఆలయం వద్ద ఉన్న వంతెన పై పెరిగిన చెట్లను అలాగే ఏర్పాటు చేసిన ప్రమాద సూచిక బోర్డుకు అడ్డుగా ఉన్న పొదలను సంబంధిత అధికారులు తొలగించారు. దీనితో బీమారం గ్రామస్తులు పలువురు జనసముద్రం న్యూస్ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే మరెన్నో వార్తలు రావాలని ఆకాంక్షించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# కడప జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు.. "రెడ్స్ సంస్థ".. ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే ఫంక్షన్ ఏర్పాటు

## రెడ్స్ సంస్థ నుండి జి విజయనిర్మల సి ఎస్ డబ్ల్యూ పాల్గొనడం

**అన్నమయ్య జిల్లా**
**ఇన్చార్జి న్యూస్ నవంబర్ 14 జనసముద్రం న్యూస్**

కడప జిల్లాలోని చెమ్ము మి య్యపేట జడ్పీహెచ్ఎస్ కలిసి స్కూల్ నందు రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే ఫంక్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథులుగా హెచ్ కె రూఫ్ అహ్మద్ ఎంఈఓ 1 కడప, యు. రాజు కంప్యూటర్ ఆపరేటర్ ఎంఆర్సి కడప వారు రావడం జరిగింది.

ఎంఈఓ మాట్లాడుతూ బాలల దినోత్సవం దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జరుపుకుంటామని, పిల్లలు దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. .

ఆడపిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని చెప్పడమైనది. మీకున్న హక్కులను మీరు ఉపయోగించుకొని ప్రతి చోటా మీరు ధైర్యంగా




ముందుకు వెళ్లాలని, తెలియజేశారు. అలాగే రెడ్స్ సంస్థ వారు చైల్డ్ మ్యారేజ్ పైన పిల్లలందరికీ ముఖ్యంగా గర్ల్స్ స్కూల్ లోకి వెళ్లి అవగాహన ఇస్తున్నారు.

ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉండాలని మా వంతు సహాయాన్ని వారికి తప్పక అందిస్తామని చెప్పడం జరిగింది... రెడ్స్ సంస్థ విజయ్ నిర్మలా సి ఎస్ డబ్ల్యూ వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన మాట్లాడడం జరిగింది బాల్యవివాహాలు జరగకుండా పిల్లలు తమ వంతు కృషి చేయాలని 1098కి కాల్ చేసి మెసేజ్ ని ఇవ్వాలని చెప్పడం జరిగింది.. కార్యక్రమంలో పిల్లలు నృత్యాలు, సంస్కృతిక ప్రదర్శనలు చేసినారు. ఉపాధ్యాయులు, రెడ్స్ సంస్థ వారు పిల్లలకు కాంపిటీషన్స్ పెట్టడం జరిగింది చివరగా విజేతలకు బహుమతులు పంపిణీ చేసి, విద్యార్థులకు మిఠాయిలు అందజేశారు. పాఠశాల నిర్వాహకులు, హెచ్ఎం గాయత్రీ భాయి, స్కూల్ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్స్ సంస్థ నుండి జి విజయనిర్మల సి ఎస్ డబ్ల్యూ వారు పాల్గొన్నారు

# 20 ఎర్రచందనం దుంగలతో ఇన్నోవా స్వాధీనం

**సుండుపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 14**



శేషచల అడవుల నుంచి అక్రమంగా ఎర్రచందనం నరికి రవాణా చేస్తున్న స్మగ్లర్లపై అటవీ సిబ్బంది దాడి చేసి 20 ఎర్రచందనం దుంగలు, ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నట్లు సానిపాయ రేంజర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

అన్నమయ్య డీఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ ఆదేశాలు, మదనపల్లి సబ్ డీఎఫ్ఓ ఎస్. శ్రీనివాసులు సూచనల మేరకు రేంజ్ అధికారి వై.సి. రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది తాటిగుంటపల్లి వద్ద గస్తీ నిర్వహిస్తున్నారు. అదే సమయం లో ఒక వాహనం వచ్చినట్లు గమనించి ఆపడానికి ప్రయత్నించగా ఆగకపోవడంతో వెంటాడి సిద్ధారెడ్డిగారిపల్లి వద్ద వాహనాన్ని నిలిపారు.

వాహనంలో ఉన్న ఇద్దరు స్మగ్లర్లు పరారైనట్లు తెలిపారు. వాహనాన్ని పరిశీలించగా 626 కిలోల బరువున్న 20 ఎర్రచందనం దుంగలు, ఇన్నోవా (నెం. KA 03 MF 5813) బయటపడ్డాయి. దుంగలు, వాహనం కలిపి విలువ సుమారు ?10 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

ఈ దాడిలో సానిపాయ ఎఫ్ఎస్ఓ రజనీ, ఎఫ్‌బిఓ లీలాశ్రీహరి, సానిపాయ స్ట్రైక్‌ఫోర్స్ సిబ్బంది, బేస్‌క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్నాడు శ్రీను చేపట్టిన హరిత దీక్ష విజయవంతం కావాలి : కె.ఎస్. లక్ష్మణరావు



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 14 :**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో వెల్దుర్తి వద్ద వరికిపూడిసెల అనే ప్రాజెక్టు నిర్మాణం జరగాలని కోరుతూ పల్నాడు శ్రీను అనే అబ్బాయి హరిత దీక్ష చేపట్టాడు. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయ్యే వరకు చెప్పులు లేకుండా తిరుగుతానని, పెళ్లి చేసుకోనని ఆకుపచ్చ బట్టలే వేసుకుంటానని హరిత దీక్ష చేస్తున్నాడు. కనిగిరిలో వెలిగొండ ప్రాజెక్టు కోసం పెట్టిన సదస్సుకు హాజరై సంఘీభావం తెలిపాడని కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. వరికిపూడిశెల ఒక ఎత్తిపోతల పథకం. ఇది పూర్తయితే కృష్ణానది నీళ్ల వలన వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు అనే నాలుగు మండలాలలో 80 వేల ఎకరాలకు సాగునీరు, 80 గ్రామాలకు మంచినీరు లభిస్తాయి.

ఈ ప్రాజెక్టుకు 1996లో చంద్రబాబు నాయుడు, 2008లో రాజశేఖర్ రెడ్డి, ఆ తరువాత జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు గాని పనులు ప్రారంభం కాలేదు. వెనుకబడిన పల్నాడు ప్రాంతానికి వరికిపూడిశెల వరం వంటిది. నేను ఎన్నోసార్లు శాసనమండలిలో, జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాలలో దీనిని ప్రస్తావించాను. కేవలం 1250 కోట్లు ఖర్చు అవుతాయి. ఈ ప్రభుత్వం వరికిపూడి శెల ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు శ్రీను హరిత దీక్ష విజయవంతం కావాలని మీ ఆశీస్సులు ఇవ్వాలని కోరుతున్నానని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు.

# అభివృద్ధికి ఆమడదూరంలో 9,10 వార్డులు

## సిపిఐ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు





**రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 14**

మున్సిపాలిటీ పరిధిలోని 9,10 వార్డులలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు,ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మర్రి సుమిత్ర,పట్టణ కార్యదర్శి చుక్కా జగన్ బాబు లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్టు రాయచోటి మున్సిపాలిటీ ఉందన్నారు.స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినప్పటికీ,అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కనపడలేదన్నారు.ఇందుకు నిదర్శనం 9,10 వార్డులలో ఎక్కడ చూసినా డ్రైనేజీ కాలువలు,సీసీ రోడ్లు,త్రాగునీరు,వీధి దీపాలు అంగన్వాడి కేంద్రం తదితరకనీససౌకర్యాలకుఆమడదూరంలో ఉందన్నారు.

గత ప్రభుత్వంలో రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మూడు వేల కోట్ల నిధులు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పారే తప్ప ఆచరణలో ఎక్కడ అభివృద్ధి కనపడలేదన్నారు.కూటమి ప్రభుత్వం కూడా రాయచోటి మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రణాళికల రూపొందించక పోవడం బాధాకరం అన్నారు.చుట్టుపక్కల ప్రాంతాల్లో వరదల్లో ప్రజలు చనిపోతే,రాయచోటి మున్సిపాలిటీలో మాత్రం మురికి కాలువలలో పడి ప్రజలు ప్రాణాలు పోవడం చూస్తే పాలకుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోందన్నారు.

ఇప్పటికైనా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో కనీసమౌలికసదుపాయాలుకల్పనకుమున్సిపల్‌పాలకవర్గం,ప్రజా ప్రతినిధులు,జిల్లా కలెక్టర్ లు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో సిపిఐఆధ్వర్యంలో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# పల్నాడు శ్రీను చేపట్టిన హరిత దీక్ష విజయవంతం కావాలి : కె.ఎస్. లక్ష్మణరావు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 14**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లో వెల్దుర్తి వద్ద వరికిపూడిసెల అనే ప్రాజెక్టు నిర్మాణం జరగాలని కోరుతూ పల్నాడు శ్రీను అనే అబ్బాయి హరిత దీక్ష చేపట్టాడు. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయ్యే వరకు చెప్పులు లేకుండా తిరుగుతానని, పెళ్లి చేసుకోనని ఆకుపచ్చ బట్టలే వేసుకుంటానని హరిత దీక్ష చేస్తున్నాడు. కనిగిరిలో వెలిగొండ ప్రాజెక్టు కోసం పెట్టిన సదస్సుకు హాజరై సంఘీభావం తెలిపాడని కె.ఎస్.లక్ష్మణరావు తెలిపారు. వరికిపూడిశెల ఒక ఎత్తిపోతల పథకం. ఇది పూర్తయితే కృష్ణానది నీళ్ల వలన వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు అనే నాలుగు మండలాలలో 80 వేల ఎకరాలకు సాగునీరు, 80 గ్రామాలకు మంచినీరు లభిస్తాయి.

ఈ ప్రాజెక్టుకు 1996లో చంద్రబాబు నాయుడు, 2008లో రాజశేఖర్ రెడ్డి, ఆ తరువాత జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు గాని పనులు ప్రారంభం కాలేదు. వెనుకబడిన పల్నాడు ప్రాంతానికి వరికిపూడిశెల వరం వంటిది. నేను ఎన్నోసార్లు శాసనమండలిలో, జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశాలలో దీనిని ప్రస్తావించాను. కేవలం 1250 కోట్లు ఖర్చు అవుతాయి. ఈ ప్రభుత్వం వరికిపూడి శెల ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు శ్రీను హరిత దీక్ష విజయవంతం కావాలని మీ ఆశీస్సులు ఇవ్వాలని కోరుతున్నానని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మరియు శాసనమండలి మాజీ సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు.

# పెద్దకొత్తపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ నవంబర్ 14:**

పెద్దకొత్తపల్లిలోని ఎం.పీ.పీ. ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి చిన్నారి కీలకపాత్ర పోషిస్తారని విశ్వసించిన దేశమొదటి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, శాంతి దూత పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎల్. గీత, ఎన్. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ – "నెహ్రూ చిన్నారులను దేశ అభివృద్ధికి కేంద్రమని భావించారు. వారి ఆశయాలు, వారి కలలు నేటి భారత ప్రగతికి మూలస్తంభాలు" అన్నారు. పిల్లలు దేశభక్తి గీతాలు పాడడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో అందంగా ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులకు స్వీట్లు పంచి, ప్రతిభ కనబరిచిన పిల్లలకు బహుమతులు అందజేశారు. తల్లిదండ్రులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులు భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని పిల్లలకు ఆకాంక్షలు వ్యక్తం చేశారు

# దరఖాస్తు చేసుకోండి అవార్డు అందుకోండి

## సమాజంలో ప్రత్యేక గౌరవం గుర్తింపు పొందండి

**ముక్కా వారి పల్లి, జనసముద్రం న్యూస్ నవంబర్ 14**

ఆంధ్రప్రదేశ్ జాతీయ ప్రధాన రహదారి టిటిడి కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం జీవనజ్యోతి ఆనంద నిలయం లో పలు రకాల అవార్డులు డిసెంబర్ 3 ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం సేవా ట్రస్ట్ ఏ.పీ.పీ.టీ.డీ.డి.ఇ.ఏ,136 రిజిస్టర్ నెంబర్ కలిగి 2011 సంవత్సరం నుండి ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కొనసాగిస్తూ డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు రకాల జాతీయ అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్/జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్/ఏపీ పి టి డి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో ఎన్నో రంగాల జడ్జిస్ ద్వారా అవార్డులు ప్రధానం చేస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య తెలిపారు

ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగులు, ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు చేస్తున్నవారు, ఎన్నో రకాల కళాకారులు క్రీడాకారులు,ప్రైవేట్ కంపెనీలలో పనిచేస్తున్న వారు ప్రైవేట్ కంపెనీల యజమానులు, రైతులు, పలు రకాల యజమానులు క్రింద కనపరిచిన అవార్డులు పొందుటకు అర్హులు ఉత్తమ యజమాని, ఉత్తమ ఉద్యోగి ఉత్తమ ప్లేస్మెంట్ అధికారి , ఉత్తమ కళాకారులు ఉత్తమ క్రీడాకారులు ఉత్తమ వ్యక్తి, ఉత్తమ సేవామరి కొన్ని రకాల జాతీయ అవార్డులను /షీల్డ్ మరియు ప్రశంసా పత్రం



అవార్డులు, దుశ్యాలవాతో సన్మానం జస్టిస్ తో ప్రశంసించడం జీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా ప్రధానంచేయుటకుప్రత్యేకప్రకటనలోపత్రికారంగానికి తెలిపారు

**సంప్రదించవలసినమొబైల్‌నెంబర్స్**

9030068619,7382868619,9703105755,
8501005384,9440883354

# శ్రీవారి సేవలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ నవంబర్ 14**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు శుక్రవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేదఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.

ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు. అనంతరం ఎమ్మెల్యే ఐఎస్ జగన్నాథపురం లోని సుందరగిరిపై లక్ష్మీ నరసింహుని ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఆయనతోపాటు కూటమి నాయకులు తదితరులున్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు.. ప్రజల గెలుపు

- ఎమ్మెల్యే మురళీ నాయక్ ఆధ్వర్యంలో మానుకోట జిల్లా కేంద్రం లో సంబురాలు..
- బీజేపీ, బిఆర్ ఎస్ ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు..

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ నవంబర్ 14**

మహబూబాబాద్‌పట్టణపరిధిలోజ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ సాధించిన విజయంతో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం మిన్నంటింది. స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీనిర్వహించి, విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ ఆధ్వర్యంలో, సంబురాలతో పట్టణం మొత్తం పండగ వాతావరణాన్ని నెలకొంది. మానుకోట ప్రధాన వీధుల్లో పెద్ద ఎత్తున ఊరేగింపులు నిర్వహించారు.



డ్రమ్స్,డ్యాన్స్,నినాదాలతోవాతావరణం హోరెత్తింది. సంబరాల్లో ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ. .బీజేపీ, బీఆర్ఎస్ ఎన్ని మాయమాటలు చెప్పినా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు అన్నింటినీ గమనించారు. చివరకు తగిన గుణపాఠం చెప్పారు. అభివృద్ధికి, నిజాయితీకి, పేదల భవిష్యత్తుకు నిలబడే పార్టీకి ప్రజలు మద్దతిచ్చారని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పేదల పార్టీ మాట ఇస్తే తప్పని



పార్టీ అని, ఇచ్చిన హామీని అమలు చేయడమే మా ధ్యేయం అని తెలిపారు.

.రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ ,అభివృద్ధి ఫలాలు నేరుగా ప్రజలకు చేరడంతోనే ప్రజలకు కాంగ్రెస్ పట్ల నమ్మకం పెరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రన్న పచ్చదనం కార్యక్రమం



**దొనకొండ నవంబర్ 14 జన సముద్రం :**

మండలంలో గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ లా ఆదేశాలతో యర్రజర్ల శ్రీను,అధ్యక్షతన గురువు అచ్చెన్నాయుడు ఆసీసులతో,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు లకు,మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగ పరిటాల సురేష్ మాట్లాడుతూ, మానవ వాలి మనుగడకు మొక్కలు లేకపోతే ప్రమాదం పొంచి ఉంది అని అన్నారు.ఒజోన్ పొరను రక్షించాలి అంటే మొక్కలు విరివిగా నాటాలి అని,అన్నారు.వాతావరణం లో సమతుల్యత గా ఉండాలి అంటే అందరూ మొక్కలు నాటి పెంచాలి అని, ఎండలు లేకుండా వాతావరణం బాగా ఉండాలి అన్న మొక్కలు పెంచాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షుడు, నంద్యాల కోటయ్య, తోపురి రమేష్, కమ్మ వెంకటేశ్వర్లు, కుంట శ్రీను, బ్రమయ్య,కమ్మ వెంకట నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# మిర్యాలగూడ పట్టణానికి అభివృద్ధితో నూతన శోభను తీసుకువొస్తాము..శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.



మిర్యాలగూడ పట్టణం.నవంబర్ 14.(జనసముద్రం న్యూస్):
మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డులలో 70 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కమిషనర్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు,ఇట్టి సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గతంలో పదేళ్లపాటు పదవులు ఏలిన నాయకులు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణాన్ని అస్తవ్యస్తంగా చేపట్టారని కాగితాల్లో మాత్రం అభివృద్ధిని ఆకాశానికి చూపించారని ఆరోపించారు,గతంలో జరిగిన తప్పులను గుర్తించి సరి చేసేందుకు తమకు రెండేళ్లు పట్టిందని ఎట్టకేలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మిర్యాలగూడకు నిధులు మంజూరు చేయించామన్నారు,సంవత్సర కాలంలో అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసి మిర్యాలగూడకు నూతన శోభను తీసుకువస్తామని అన్ని వార్డులలో డ్రైనేజీ నిర్మాణాలు,సిసి రోడ్ల ఏర్పాటు,స్మశాన వాటికల నిర్మాణాలు పూర్తిస్థాయిలో నిర్మాణాలు చేపడతామన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించడం వలన యన్. డి. ఏ పై బాధ్యత పెరిగింది: అశోక్ గజపతిరాజు



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 14
బీహార్ ఎన్నికలలో బీజేపీ కూటమి విజయం సాధించిన సందర్భంగా బీజేపీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతి రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పార్టీ వ్యవస్థాపక సిద్ధాంతం అయినా అంత్యోదయ సిద్ధాంతం స్ఫూర్తిగా సాగుతున్న నరేంద్ర మోడీ పాలన సాధించిన విజయం బీహార్ ఘనవిజయం బీహార్ ప్రజలు ఎన్డీఏ చిత్తశుద్ధిని దేశం సాధిస్తున్న అభివృద్ధిని చూసి బీహార్ లో తిరిగి ఎన్. డీ.ఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు ఈ విజయం ప్రతి కార్యకర్తది బిజెపి అందిస్తున్న పారదర్శక పాలనది, అదేవిధంగా ఎన్డీఏ పైన బాధ్యత పెరిగిందని తెలియజేశాడు దేశాన్ని సుస్థిరంగా ఉంచుతూ దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టడానికి అవలంబిస్తున్న విధానాలు సాధిస్తున్న విజయాలు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నేడు బీహార్ ప్రజలు బిజెపి కూటమికి పట్టం కట్టడానికి కారణమయ్యాయి ఎన్నికల ప్రచార సమయంలో మహా ఘట బంధన్ నాయకులు ఎన్ని కుయుక్తులు పన్నినప్పటికీ ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినప్పటికీ ప్రజలు యన్. డి. ఏ అభివృద్ధి పాలనకు మద్దతుగా నిలబడి తిరిగి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు

# 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన సర్పంచ్.




జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.
ద్వారకాతిరుమలలో శాఖ గ్రంథాలయ నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంతో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ద్వారకాతిరుమల గ్రామ సర్పంచ్ కే స్వర్ణలత రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వివిధ స్కూల్స్ నుండి వచ్చిన విద్యార్థిని,విద్యార్థులు కు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు .సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రతి ఒక్కరూ కూడా పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాల టీచర్ టీ వెంకటలక్ష్మి మరియు గ్రంథాలయం అధికారి ఎన్ సిహెచ్ రామకృష్ణ ,పాఠకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు




లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ నవంబర్ 14
జవహలాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా నలంద పాఠశాలలో శుక్రవారం నిర్వహించి న బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు కావున ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన తెలియచేశారు.
స్వాతంత్ర్యానంతరం దేశం యొక్క సర్వతోముఖాభివృద్ధికి ,విద్యావిషయకంగా,యువజనులకోసం ప్రత్యేక ప్రణాళికలు తయారుచేసి దేశాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ అన్నారు.కావున ఆయన నిర్దేశించిన మార్గాన్ని అనుసరిస్తూ భవిష్యత్తును స్వర్ణమయం చూసుకోవాలన్నారు.అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కే.వి.రమణ,ఉపాధ్యాయులు రామ్మోహన్,ప్రమీల, వాజిద, లక్ష్మీ, శబ్నం,విజయలక్ష్మి, నాగేశ్వరమ్మ,చైతన్య, రాధ, హసీనా, రెడ్డెమ్మ,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం
## విద్యార్థులు చాచా నెహ్రూ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



దొనకొండ నవంబర్ 14 జనసముద్రం :
మండలంలోని పోలేపల్లి లో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిమూలపు ప్రభుదాస్ ఆధ్వర్యంలో అత్యంతఉత్సాహభరితంగాఘనంగానిర్వహించారు ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు మ్యూజికల్ చైర్స్ చిన్నారులు నృత్యాలు పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు పాఠశాల ఆవరణమంతా కలకలలాడింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ
నేటి బాలలే రేపటి పౌరులు అన్న నెహ్రూ యొక్క నినాదాన్ని మనం నిజం చేయాలంటే మంచి క్రమశిక్షణతో చక్కగా చదువుకొని జీవితంలో మంచి పౌరులుగా రాణించాలని నెహ్రూ చిన్నారుల పట్ల చూపిన అపారమైన ప్రేమ దేశ భవిష్యత్తు నిర్మాణానికి ఆయన వేసిన పునాది పిల్లలునే కాదు సృజనాత్మకత నైతికతలోనూ ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు
ఈ కార్యక్రమంలో అతిథులుగా సర్పంచ్ వై జాన్ ప్రకాష్ పాఠశాల చైర్మన్ ఎం రమేష్ పాల్గొని విజేతలకి బహుమతులు చాక్లెట్స్ అందజేశారు

# కల్లెడ గ్రామ శివారులో గుర్తు తెలియని కారు ఢీ

జగిత్యాల నవంబర్ 14 జనసముద్రం జిల్లా ప్రతినిధి
జగిత్యాల జిల్లా మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన కట్ట శంకరయ్య యొక్క కుమారుడు అయిన కట్ట రాజేందర్ మరియు మేనల్లుడు అయిన బత్తుల సుమన్ లు పల్సర్ బైక్ మీద ధర్మపురి నుండి జగిత్యాల వైపు వచ్చేటప్పుడు నిన్న ఉదయం 11.27 గంటల సమయంలో కల్లెడ గ్రామ శివారులో గుర్తుతెలియని కారు వచ్చి ఢీకొట్టగా కట్ట రాజేందర్ కు కుడి చేతికి రక్త గాయం మరియు బత్తుల సుమన్ కి కుడి కాలికి రక్త గాయాలు కాగా జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసుకేసునమోదుచేసుకొనిదర్యాప్తు ప్రారంభించినారు.

# ఎర్రగుడి. సాత్విక్ పుట్టినరోజు ఆశ్రమం వాసులకు ప్రత్యేక పండుగ తల్లిదండ్రులు అనిత, రఘురాజు, దంపతులు అన్నదానం

ముక్కా వారి పల్లె జన సముద్రం న్యూస్ నవంబర్ 14
ఆంధ్రప్రదేశ్ కడప వాస్తవ్యులు ఎన్.ఆర్.ఐ దంపతులు ఎర్రగుడి అనిత, ఎర్రగుడి రఘురాజు దంపతులు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం అందులో భాగంగా వెజిటబుల్ బిర్యాని ,కలర్ అన్నం, ఉల్లగడ్డ కుర్మా, గోంగూర, పెరుగు పచ్చడి, తెల్ల అన్నం, సాంబార్, రసం,పెరుగు, లడ్డు, కారాలు, పాయసం తో అద్భుత అన్నదానం జరిపించారు.
ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఎర్రగుడి సాత్విక్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.
వారితల్లిదండ్రులకుప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మేనేజర్ రఘురామయ్యమరియువారిబృందంపత్రికారంగానికి ప్రత్యేకంగా తెలిపారు.



# శ్రీవారి సేవలో ఉంగుటూరు ఎమ్మెల్యే.



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు శుక్రవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.
అనంతరం డీఈవో భద్రాజి స్వామి వారి జ్ఞాపికను అందించారు.

# శ్రీవారి సేవలో అహోబిలం చిన్న జీయర్ స్వామీజీ



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 14 ద్వారకాతిరుమల ప్రతినిధి.
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అహోబిలం చిన్న జీయర్ స్వామిజి శుక్రవారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి ంఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. అనంతరం ఈవో ఎన్ వి సత్యనారాయణమూర్తి స్వామి వారి జ్ఞాపికను అందించారు.

# పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా బాలల దినోత్సవం నిర్వహణ.




జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 నవంబర్
తేది:14 నవంబర్-2025 న శుక్రవారం రోజున తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ( పి.టి.యం) మరియు బాలల దినోత్సవం కార్యక్రమం
జమ్మికుంట మండలంలోని విలాసాగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించి విద్యార్థుల ఆనందకర బాల్యం గురించి చర్చించడం జరిగింది. దేశ ప్రథమ ప్రధాన మంత్రి చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా బాలల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం జరిగింది. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నెహ్రూ గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.డి. రజాక్ పాషా ఉపాధ్యాయులు వి. ప్రకాష్ , శ్రీనివాస్, కుమారస్వామి మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్
అమనగల్ పట్టణంలోని స్థానిక వివేక విద్యా భారతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చక్కటి వేషధారణలతో ఆటపాటలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమూద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

# ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించిన పొనకల్ ప్రైమరీ స్కూల్

- పిల్లలతో కలసి ఆట పాటలతో సందడి చేసిన తల్లులు
పాఠశాలకు స్మార్ట్ టీవీ, ప్రింటర్ డొనేట్ చేసిన స్వయం సహాయక మహిళలు:





ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 14
జన్నారం మండలంలోని పొనకల్ పట్టణ ప్రాంతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొనకల్ లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పేరెంట్-టీచర్ మీటింగులో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తల్లులు అందరూ ఒక్క దగ్గరకి చేరి పిల్లలతో కలసి ఆడి, పాడి ఉత్సాహంగా గడిపి బహుమతులు గెలుచుకున్నారు.
స్వయం సహాయక మహిళలు తమ పొదుపు మొత్తం నుండి పాఠశాల అభివృద్ధి, మెరుగైన విద్యార్థం ఒక స్మార్ట్ టీవీ, ఒక కలర్ ప్రింటర్ విరాళంగా ఇచ్చారు..
ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం రాజేశం, చైర్ పర్సన్ మూల రేణుక, ఉపాధ్యాయులు శ్రీకాంత్, వనిత, సుజాత, సమ్రీన్, పిల్లల తల్లిదండ్రులు కవిత, భాగ్యలక్ష్మి, దివ్య, వనజ, గంగ లక్ష్మీ, లతికా, మానస ఇతరులు పాల్గొన్నారు..

# 98 లక్షలతో బాక్స్ డ్రైన్ పనులను ప్రారంభించిన మౌలాలి కార్పొరేటర్ సునీత శేకర్ యాదవ్



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ నవంబర్ 14
మల్కాజ్గిరి:మౌలాలి గత మూడు సంవత్సరాల క్రితం కాలనీవాసుల అభ్యర్థన మేరకు హనుమాన్ నగర్ స్మశానం వెనుక నుండి బండ చెరువు వరకు బాక్స్ డ్రైన్ కావాలని అప్పటి కమిషనర్ నీ, మేయర్ ను,జోనల్ కమిషనర్లు అధికారులను కోరడం జరిగింది. కాలనీవాసులు పలుమార్లు కార్పొరేటర్ తో కలిసి అప్పటి ఉప కమిషనర్ రాజు ని వేడుకోవడం కూడా జరిగింది. ఆ తర్వాత ఎస్ ఎన్ డి పి అధికారులు వచ్చి కార్పొరేటర్, ఏఈ మధురిమ, స్థానిక ప్రజలతో కలిసి సర్వే నిర్వహించడం జరిగింది. అధికారుల పంపిన ప్రతిపాదనలకు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కార్పొరేటర్ అభ్యర్థన మేరకు జిహెచ్ఎంసి కమిషనర్ గారిని నిధులు మంజూరు చేయమని కోరడం జరిగింది. బండ చెరువు నుండి ఆర్టీసీ కాలనీ వరకు ఒక శాంక్షన్ ఎస్ ఎన్ డి పి వారు సుమారు కోటి 70 లక్షలతో ఇచ్చారు. ఆ తర్వాత జిహెచ్ఎంసి నిధులతో ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు నుండి హనుమాన్ నగర్ స్మశాన వాటిక వరకు ఇదివరకు ఉన్న నాలా ను తొలగించి అక్కడే బాక్స్ డ్రైన్ పనుల కోసం నిధులు మంజూరు చేశారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది నాయకులను మేము వేడుకొన్నా గాని ఎవరు పనులు చేయలేదని హనుమాన్ నగర్లో కార్పొరేటర్ సునీత యాదవ్ వచ్చిన తర్వాతే హనుమాన్ నగర్ మెయిన్ రోడ్డు ,హనుమాన్ నగర్ స్మశాన వాటిక, హనుమాన్ నగర్ లో పైప్ లైన్ పనులు ఇంకా స్మశాన వాటిక ముందు రోడ్లు ఇవన్నీ జరిగాయని చెప్పారు.
ఈ కార్యక్రమంలో మహిళలు శశి యాదవ్, సాయి యాదవ్ ఇంకా స్థానిక మహిళలతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు. ఇంకా బిజెపి నాయకులు ప్రసాద్ చౌదరి,శ్రీనివాస్ యాదవ్, నటరాజ్, శివ పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధులు, క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 14,**

ఒంటిమిట్ట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాచపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సిద్ధవటం సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో కీటక జనిత వ్యాధుల గురించి మరియు చేతుల పరిశుభ్రత, క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. క్యాన్సర్ రాకుండా గుట్కా, పాన్ పరాగ్, బీడీ,చుట్ట, సిగరెట్, తంబాకు వీటన్నిటికి ప్రజలు దూరంగా ఉండాలని తెలియపరిచారు. ప్రతి కుటుంబం దోమతెరలో నిద్రించాలని, వేపాకు పొగ పెట్టుకోవాలని, దోమపుట్టకూడదు దోమ కుట్టకూడదని తెలియపరిచారు. సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సచివాలయాల పరిధిలోని ప్రతి గ్రామంలో డ్రైడే ఫ్రైడే తప్పనిసరిగా పాటించాలని తెలియపరిచారు. సూపర్ వైజర్ లక్ష్మీ నరసమ్మ మాట్లాడుతు ప్రతి సోమవారం 9 సచివాలయ పరిధిలోని గ్రామాలనందు అశుభ్రమైన ప్రాంతాలను గుర్తించి ఏపీ ఏఎన్ఎం యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జమాల్ రెడ్డి గారు, ఉపాధ్యాయుల బృందం, సిహెచ్ఓ అక్ష, ఏ ఎన్ ఎం లు నాగరాణి, శశికళ ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# టా ప్ర హుజురాబాద్ కార్యవర్గ సమావేశం

**జనసముద్రం న్యూస్ హుజూరాబాద్ నవంబర్14**



తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ కార్యవర్గ సమావేశం శుక్రవారం రోజు హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల టా ప్ర కార్యాలయంలో కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించనైనది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ హక్కులకు భంగం కలిగించి ఆర్థిక ఇబ్బందులకు గురి చేసే కేంద్ర పౌర సేవలు సిసిఎస్ పెన్షన్స్ సవరణలు ఆర్థిక బిల్లు 2025ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2024 నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ కు అందరికీ కాకుండా కేవలం కొంతమందికి మాత్రమే పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించడం సరైన విధానం కాదని తక్షణమే పెన్షనర్స్ అందరికీ పెన్షనరి బెనిఫిట్స్ చెల్లించాలని లేనిచో పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లించేంతవరకు టా ప్ర రాష్ట్ర శాఖ ఆదేశానుసారము తాము దశల వారి పోరాట కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేస్తూ నూతన పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు చేయాలని కోరారు.

# నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ తో ఇక కాంగ్రెస్ కు తిరుగులేదు

## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు.



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 14**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గ్రాండ్ విక్టరీ సాధించడంతో ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ కు తిరుగులేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకెళ్తారని తెలిపారు. శుక్రవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని అక్కడి ప్రజలు నిరూపించారనీ, కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టారని ఆనందం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో 25 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన నవీన్ యాదవ్ కు రాజేందర్ రావు హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి సింపతి ఏమాత్రం పని చేయ లేదని ప్రజలు ఆదరించలేదని పేర్కొ న్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన రెండు ఉప ఎన్నికల్లో నూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం రికార్డు అని రాజేందర్రావు అన్నారు.

# బాలికల సర్వతోముఖాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం..

## శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి.






**దామరచర్ల మండలం.నవంబర్ 14.(జనసముద్రం న్యూస్):**

కల్మషం లేని మనస్తత్వం ఉన్న విద్యార్థులకు బాలలకు ప్రేమ ఆప్యాయతలు పంచి చేరతీసినప్పుడే ఉన్నతమైన వ్యక్తిత్వంరూపుదిద్దుకుంటుందనిమిర్యాలగూడశాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు,బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సందర్శించి పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి బాలికలకు మిఠాయిలు చాక్లెట్లు పంచి విద్యార్థులకు బాలల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నైతిక విలువలు ఉత్తమ క్రమశిక్షణ తల్లిదండ్రులను పెద్దలను గౌరవించే తత్వాన్ని విద్యార్థులకు పెంపొందించి వ్యక్తిగత వికాసానికి పునాదులు వేయాలని గ్రామీణ అట్టడుగు వర్గాల బాలికలు చదివే గురుకులాలు మరియు కేజీబీవీ లలో బాలికల సంరక్షణ బాధ్యతలు కూడా ఉపాధ్యాయులే బాధ్యత వహించి ఉన్నత చదువులు చదివే విధంగా ప్రోత్సహించి గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే విధంగా చొరవ తీసుకోవాలని పిల్లలను ఆదరించి ఇష్టపడే వ్యక్తులు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని వారిని హింసించడం చట్టరీత్యా నేరమని బాలల హక్కులు కాపాడడానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని అన్నారు,అలాగే యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా మంజూరైన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధులతో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ఆధునిక సౌకర్యాలు కల్పించుటకు ప్రణాళికలు సిద్ధపరిచామని త్వరలో పనులు ప్రారంభమవుతాయని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని అలివేలు మంగమ్మ,మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్,ప్రిన్సిపాల్ కవిత,ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు చాచా నెహ్రూ జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలి

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు.ఎమ్మెల్యే రోషన్ కుమార్.

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి నవంబర్ 14**





బాలల దినోత్సవం మరియు 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చింతలపూడి గ్రంథాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సొంగా రోషన్ కుమార్ గారు పాల్గొని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసినివాళులుఅర్పించారు,శాసనసభ్యులుప్రసంగిస్తూ.. . గ్రంథాలయాలకు వెళ్లడం పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి అని తెలియజేసారు, పుస్తకరూపంలోనేకాకుండామారుతున్నకాలానుగుణంగా డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.
నూతనంగా ఈరోజు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా పదవి బాధ్యత లు తీసుకున్న వారికీ నా శుభాకాంక్షలు అని తెలియజేసారు
ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమిటీ చైర్మన్ చీదరాల దుర్గాపార్వతి, మధుబాబు మాజీ చైర్మన్ జగ్గవరపుముత్తారెడ్డి,కూటమినాయకులు,కార్యకర్తలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 30వరోజు అన్నదాన కార్యక్రమంలో యామన శివయ్య

## శ్రీమతి శాంతకుమారి దంపతులు చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం



**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,నవంబర్:14**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు.30వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా యామన శివయ్య శ్రీమతి శాంతకుమారి దంపతులు వారి కుమారుడు యామన రమేష్ శ్రీమతి శ్రీలక్ష్మి దంపతులు వారి మనవరాలు 1.తనస్వి2.తేజస్విమరియువారికుటుంబ సభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు. ఈసందర్భంగాఆలయచైర్మన్సబ్బేళ్ళరామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ
ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించిన:జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు

**జనసముద్రం (నవంబర్ 14)**
**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి**





ఎల్లారెడ్డిపేటపది సంవత్సరాల కాలంలో కెసిఆర్ చేయని అభివృద్ధి సంక్షేమం పథకాలు సి ఎం రేవంత్ రెడ్డి చేసి చూపుతారు,
కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి బీ ఆర్ఎస్ పార్టీ పంచిన బాకీ కార్డులను ప్రజలు తిరస్కరించారు
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిపించిన ఓటర్లకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు,
ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండులో నవీన్ యాదవ్ గెల్పొందిన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు
ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఒక్క సారీ అవకాశం ఇస్తే ఒక వైపు అబివృద్ది మరో వైపు సంక్షేమం చేసి సి ఎం రేవంత్ రెడ్డి, చూపుతారన్నారు,
10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో జూబ్లీహిల్స్ లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మంచినీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ ప్రజలు తమకు తెలిపారన్నారు,
రేషన్ కార్డు లేనివారికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి చదువుకున్న పిల్లలకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు,
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనను చూసి ఓర్వలేక బదనాం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డుల పేరుతో జూబ్లీహిల్స్ ఓటర్ల కు పంచిపెడితేప్రజలుతిరస్కరించివారినినమ్మలేదన్నారు,
బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ ఒక నెల రోజుల ముందు నుండి సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు, మాజీ క్రికెట్ క్రీడాకారుడు, కాంగ్రెస్ పారీ ట నాయకులు అజారుద్దీన్ కు మంత్రిని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి చేసే పార్టీ అని ఆయన గుర్తు చేశారు,
ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఎర్రగడ్డ ఎనిమిది డివిజన్లో ఇన్చార్జి నాయకత్వం వహించి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఎర్రగడ్డ లోని ఎనిమిది బూతులకు ఇన్చార్జిలుగా తీసుకొని నవీన్ యాదవ్ గెలుపు కోసం తామందరం కృషి చేయడం జరిగిందని అన్నారు,
సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ లు కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు,
ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్, ఏ ఎం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి

# రామరప్పాడు వైఎస్ఆర్సిపి కన్వీనర్ సమ్మెట సాంబశివరావుకు ఘనంగా జన్మదిన వేడుకలు.

**గన్నవరం నియోజకవర్గం**
**ఇంచార్జ్ జనసముద్రం ప్రతినిధి సురేష్**





పిఎస్ఆర్ కాలనీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్సిపి)లో క్రియాశీలక పాత్ర పోషిస్తూ, రామరప్పాడు గ్రామ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్నగ్రామకన్వీనర్ సమ్మెట సాంబశివరావు పుట్టినరోజువేడుకలను ఘనంగా నిర్వహించారు.
సాంబశివరావు ప్రజాసేవను,పార్టీ పట్ల ఆయన నిబద్ధతనుగౌరవిస్తూ, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
పీఎస్ఆర్ కాలనీ వేదికగా ఆత్మీయ వేడుక ముఖ్యంగా, పీఎస్ఆర్ కాలనీకి చెందిన నాయకులు మెండే సుధాకర్,కాకర్ల ముడి సువర్ణ రాజు (జడ్పిటిసి),కూనపరెడ్డిసీతయ్య,రాచమల్లనాగభూషణం,బిరుదుగడ్డ దానియేలు,ఉప్పు నాగరాజు,లోకసాని లక్ష్మీ,నెమలపూరి గోపి,. షేక్ జానీ, ఈదర నాగేశ్వరావు,గాదెల్లి రాజేష్ , నాని, షేక్ అజ్మీర్,షేక్ షన్ను,కొల్లు రమేష్,శిఖ ఆజాద్, కూనపరెడ్డి శివ,ఈశ్వర్,పెద్ది విస్సు ,కార్యకర్తలు,అభిమానులు సాంబశివరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ పుట్టినరోజు వేడుక ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ నాయకులందరూ కలిసి సాంబశివరావు ని పూలమాలతో సత్కరించి, ఆయన చేత కేక్ కట్ చేయించారు.
ఈ సందర్భంగా పిఎస్ఆర్ కాలనీ నాయకులు మాట్లాడుతూ, సాంబశివరావు కేవలం పార్టీ కన్వీనర్ మాత్రమే కాదు,రామవరప్పాడు గ్రామంలో ప్రతి ఇంటికీ ఆత్మీయులు. ఆయన ఎల్లప్పుడూ పేద ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు. ఆయన సారథ్యంలోనే గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి," అని కొనియాడారు.
ప్రజాసేవకు అంకితం సమ్మెట సాంబశివరావు వైఎస్ఆర్సిపి సిద్ధాంతాలకు కట్టుబడి,పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటంలో ఆయన చొరవ అభినందనీయం. ఆయన నాయకత్వంలో అనేక మంది యువకులు పార్టీ వైపు ఆకర్షితులై, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని స్థానిక కార్యకర్తలు తెలిపారు.
కేక్ కట్ చేసిన అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ,నాపై ఇంత ప్రేమ, అభిమానం చూపించిన పీఎస్ఆర్ కాలనీ నాయకులకు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. వైఎస్ఆర్సిపి పార్టీ కి సేవలు అందించడానికి నా వంతు కృషి చేస్తాను,అని పేర్కొన్నారు.
ఈ వేడుకలో పాల్గొన్న కార్యకర్తలు, అభిమానులు సాంబశివరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.